7684

ఆంధ్రసర్వస్వము

సచిత్రమాసపత్రిక

సంపాదకుడు

[illegible] వేంకటరావు

AN ILLUSTRATED MONTHLY
TELUGU MAGAZINE PUBLISHED

To Depict Andhra Genius

మహావాక్యము

[illegible] ● [illegible]

[illegible] ● [illegible]

[illegible] ● [illegible]

[illegible] ● [illegible]

— [illegible]

రాజమహేంద్రవరము

సంపుటము ౧ | సంచిక ౧౧

శ్రీ స్వామి శివశంకర శాస్త్రి

స్వ చరిత్రము

శ్రీ గురుభ్యో నమః

శ్రీ మేధా దక్షిణామూర్తి పరబ్రహ్మణే నమః

శ్లో॥ యేన జ్ఞానమయ స్సర్వే సర్వ [illegible] ప్రవర్తతే
తస్మై శ్రీ గురుమూర్తయే నమః [illegible]

శ్రీరస్తు — పరిధావి సంవత్సరమున స్వచరిత్రమును సమగ్రముగా వ్రాసి యుంటిని. అందువలనగు సంక్షిప్తముగా మదీయ వంశోత్పత్తియు స్వచరిత్రము [illegible] లిఖించుచున్నాను మదీయ చరిత్ర మును మాత్రము సంక్షిప్తముగా వ్రాయుచున్నాను.

మదీయ వంశమునకు మూలపురుషులు శ్రీ దేశపాండ్య [illegible] సమూలముగా వేదమును [illegible] అనంతమునందు, [illegible] [illegible] వ్యాఖ్యానములను [illegible]. అట్టి [illegible] వంశమువారు [illegible] బడి [illegible] కలిగి, అట్టి అన్నప్రదానముతో [illegible] సాగి, నిత్యమహేశ్వర పూజలను, శివపూజా ధురంధ రత్వముచేతను, గొప్ప వారైనట్టియు, దేశపాండ్యాదిపదములు కలిగినట్టియు, మత్పితామహులగు శివశంకరులు — [illegible] మునకే వసించిరి. మత్పితామహులగు శివశంకరులు నిత్య శ్రీ శివపూజా [illegible] రుకును, దేశపాండ్యాధికారము [illegible], తత్ [illegible] లచేత [illegible] సంపూర్ణముగా శివశంకరులనకు [illegible] శ్రీ మల్లికార్జున [illegible]. మాతామహ పితృ [illegible] శ్రీమద్ [illegible] అయినవారు ప్రకా శించిరి.

మాతామహులు [illegible] గృహమునకు [illegible] వ్యాకరణాది సుగుణములు గలవారును, [illegible]

[illegible], శ్రీ గురుమూర్తి [illegible] [illegible] స్థాన [illegible] లచేత [illegible] శ్రీ మహా [illegible] పరిశీలన సామర్థ్యమును, శివపూజాధురంధరులును, శక్తి [illegible] అన్నదానములచేత అతిథిసేవాతత్పరులునై ప్రకా శించిరి.

మదీయ వంశమునందు పేరు గాంచిన [illegible] తము, దానకర్ణుడని గొప్పఖ్యాతిని పొందినట్టి వారి ప్రథానుడును, శ్రీ దక్షిణామూర్తి [illegible], [illegible], [illegible] నిత్యానుష్ఠానములను, [illegible] మహోన్నత ప్రకాశించిరి. మత్పితామహులు వేదమునకును, [illegible] సాహిత్యమునకును, [illegible] వారిని, శాస్త్రములకు ఆల్పాటివారిని, శ్రౌతమునకు పొన్నపల్లివారిని, [illegible] త్యమునకు ప్రయాగవారిని, వీణాగానమునకు [illegible] వారిని, జ్యోతిషమునకు దేలూరివారిని, వైద్యము నకు [illegible] వారిని పురాణమునకు [illegible] వారిని, అవధానమునకు [illegible] వారిని, [illegible] వారిని, [illegible] వారిని, [illegible], [illegible], [illegible] మొదలగు [illegible] వారెందరు [illegible] [illegible] మున్నారు. [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible]

శ్రీ [illegible] [illegible] [illegible] [illegible]

...ననేకమహోపద్రవములు గలవు. ఆయనకు జపాల శ్రేష్ఠిరాజాగారని సుప్రసిద్ధ నామముగలదు. ఆ శ్రేష్ఠిరాజుగారు కాశికానదీతీర మందున్న వేపచెట్టు క్రింద కూర్చొని వింబపత్రములను ప్రతిదినము భుజించి [illegible] నిష్ఠతో [illegible] తపస్సు చేసిరి. శ్రీజపాల శ్రేష్ఠిరాజుగారు ప్రతిదినమందు కాశికా నదీస్నానమును చేయుచు తత్సమీప నింబ వృక్షమూలము నందు కూర్చొని తప మాచరించేవారు. ఆదిత్యవారమునందు ముందుగా కాశికీనది యందు స్నానమునుచేసి పిమ్మట కాశికీనదిని దాటి వైనతేయ నది యందు స్నానమునుచేసి వచ్చుచుండేవారు. ఒక కాలమునందు కాశికీనదీ స్నానానంతరము స్నానార్థము వైనతేయనదిని దాటి వెళ్లుచుండగా మార్గమధ్యమునందు యిద్దరు కన్యకలు సమానరూపులు సమానాభరణములుగలవారు శ్రేష్ఠిరాజుగారిచేత జూడబడిరి. ఆకన్యకలు జపాల శ్రేష్ఠిరాజుగారిని పిలిచి మాయిద్దరిలోను యెవరు చక్కగా నున్నారని యడిగిరి. ఆకన్యకల వాక్యములను జపాల శ్రేష్ఠిరాజుగారు విని మీరిద్దరు సమానరూపులు గాని భేదమించుకైనను లేదని చెప్పిరి. పిమ్మట శ్రేష్ఠిరాజుగారు మర్రి కొంతదూరము వచ్చి వెనుకభాగమును జూడగా నా కన్యకలు అంతర్ధానమును బొందిరి. పిమ్మట జపాల శ్రేష్ఠిరాజుగారు ఆకన్యకలను నదీద్వయముగా భావించినారు.

అట్టి మహామునిసమానులగు [illegible] శ్రీజపాల శ్రేష్ఠిరాజుగారికి [illegible] యను పట్టియు [illegible] పట్టియు లక్ష్మీనారాయణ నామ [illegible] లగునట్టియు శ్రీలక్ష్మీనారాయణనామముగల పుత్రుడు గలిగెను. అట్టి శ్రీలక్ష్మీనారాయణమూర్తిగారికి సాహిత్యచక్రవర్తులగు శ్రీ వెంకటశాస్త్రులుగారును స్వర్ణశాస్త్ర పారంగతులగు శ్రీకడియం సుందరశాస్త్రులుగారును, అద్వైత [illegible] సోమసుందర శాస్త్రులుగారును, శివపూజాధురంధరులగు సంపత్ శాస్త్రులుగారును, శైవపురాణాధురంధరులగు [illegible] నపుత్రులు గలిగిరి.

అట్టి చతుస్సుపుత్రులలో భాషావిశారదులగు వేంకటశాస్త్రులుగారికి శ్రీ నారాయణస్వామి గారును శ్రీకృష్ణమూర్తిగారును శ్రీ సీతారామశాస్త్రులుగారును శ్రీ శంకరనారాయణమూర్తిగారును నలుగురు పుత్రరత్నములను పుత్రపౌత్రాదులను బొందినట్టియు ప్రసిద్ధములగు సుకృతములను బొందినట్టియు సౌమాంగల్య ప్రసిద్ధ యశోవిరాజమాన లగు నట్టియు పతివ్రతా శిరోమణులగు పుత్రికలను గాంచిరి. వారిలో శ్రీపల్లమాంబా నామధేయముగల మాతల్లి యొక్క సోదరులు శ్రీకొండకాంబ, శ్రీ సావిత్రి, శ్రీ పల్లమాంబ, శ్రీలలితాంబ, శ్రీలోపాముద్ర, శ్రీ సుబ్బమ్మ అనువారు.

శ్రీపల్లమాంబా సోమరాజపుత్రుడైన, శ్రీమహాదేవ చరణారవిందభక్తి [illegible] శివశంకరనామము [illegible] మిక్కిలి ప్రకాశించుచున్నట్టి పూర్వ ప్రేమయుక్తులకు మదీయ జననీజనకులచేత మిక్కిలి సుఖముగా రక్షింపబడుచున్నట్టి నాకు ఆయిదు, ఆరు సంవత్సరములు గతించినవి. పిమ్మట సోదరీభ్రాతృకులు జననీజనకులకంటె మిక్కిలి ప్రేమబంధముతో నా యిష్టములు యెల్లప్పుడు నెరవేర్చిరి. అట్టి సోదరీభ్రాతృకులయొక్క [illegible] సౌఖ్యము చెప్పుటకు శక్యముకాదు. లోకపూజ్యులగు మదీయ జననీ జనకులు గర్భాష్టమే బ్రాహ్మణ ముపనయనాదికర్మ [illegible] కాలము నందు నాకు ఉపనయనమును చేసిరి. పిమ్మట బాల్యము గతించి మదీయ సోదరభర్త జ్యేష్ఠభ్రాతయొక్క పుత్రికతో నాకును మంగళకరమగు వివాహము జరిగినది. నాభార్యకు కామాక్షీ నామము, చెల్లమ్మ యనియు నామద్వయము గలదు. నామద్వయములో చెల్లమ్మ నామము ప్రసిద్ధముండినది. వివాహకాలమప్పటికి నా భార్యయు నేనును ఉభయులము [illegible] నుంటిమి.

"నాయొక్క సోదరి [illegible] ము గలది, పతివ్రతా శిరోరత్న భూషణమైనది. [illegible] ములు నాచరించినట్టి మహాపుణ్యా [illegible]

అట్టి చంద్రమాంబకు భర్తయగునట్టి పురుషోత్తముడుగారు నాకు భావుకుడుగారు. వారియుండు దత్తపుత్రుడు మహా సుగుణవంతుడు దానశీలుడు మాతాపితృ గురుభక్తి యుతుడును కామరాజు నామధేయుడు ప్రకాశించెను. మహాకీర్తిమంతులగు శ్రీపురుషోత్తముడుగారికి పుణ్యాత్ముడగునట్టియు జ్యేష్ఠభ్రాతయునట్టియు వెంకయ్యగారుండిరి. ఆ వెంకయ్యగారికి వెంకటనారాయణగారు కామరాజుగారు అంబిరాజుగారు మువ్వురు పుత్రులు కలిగిరి. కామరాజుగారు శ్రీపురుషోత్తముడుగారికి దత్తపుత్రుడు. వెంకయ్యగారి జ్యేష్ఠపుత్రుడును మహాపవిత్రుడును సుబ్బమ్మగారికి భర్తయునట్టియు, వెంకటనారాయణగారి యొక్క సుపుత్రియునట్టియు పతివ్రతాశిరోమణియగునట్టియు కామేశ్వరీ [illegible] నామ [illegible] మాంబను నాకిచ్చి పురుషోత్తముడుగారు వివాహము చేయించెను"

మదీయ భావుకగారగు పురుషోత్తముని గృహమునందు- పూర్ణకామసమేతుడనై నాను- అధిక సౌఖ్యాన్వితములగు కొన్ని సంవత్సరములు గడిచినవి. ఉషఃకాలమునందు సముద్రతీకృత స్నానసంధ్యాదికార్యములు గలనాకు [illegible] నమక చమక పురుషసూక్త దేవతార్చనామంత్ర శాంతిస్తోత్రాదులను శ్రీపాద అయ్యావధాని ద్విజగురుకృపచే జదివితిని, శ్రీపాద యజ్ఞావధాని దయచే ఉపనిషత్తులను జదివితిని. సమధిక కావ్యాది నాటకము సమధిక శాస్త్రనాటకము సద్గురువులవలన నభ్యసింపబడినవి. ఇందుపల్లివాస్తవ్యులగు గొర్తి వేంకటశాస్త్రులు సకల కావ్యనాటకాలంకారములను దగ్రగణ్యులు [illegible] శ్రీమన్మ [illegible] శాస్త్రులు వ్యాకరణ తర్కవేదాంతాది శాస్త్రములయందగ్రగణ్యులు విద్వాంసులును వేగ్లె అచ్చిశాస్త్రులు తర్కవేదాంతాది శాస్త్రములయందగ్రగణ్యులు, పర్వాకులగు బాలకృష్ణావధాన్లు వేదవేదాంగాష్టోత్తర [illegible] నిమల ద్రావిడ సూక్తి [illegible] గ్రంథములయందగ్రగణ్యులు. ఆ కాలమునందు [illegible] స్వోత్కర్ష [illegible] మందిరి.

సకల నిగమశాస్త్రాది వేత్తలగునట్టియు మహాత్ములగునట్టియు మదీయ ప్రతిదినప్రీతి [illegible] సంతుష్ట చిత్తరంగములుగల గ్రంథ పూర్వోక్త సద్గురువులవలన సద్విద్యా [illegible] ప్రదానముగా [illegible] శాస్త్రకావ్యాది విద్యలను జదివితిని. గొర్తి వేంకటశాస్త్రులవలన కావ్యములను, [illegible] శాస్త్రుల వలన వ్యాకరణ వేదాంతాది శాస్త్రములను బాలకృష్ణావధాన్లవలన ఉపనిషదాది శాస్త్రములను వేగ్లె అచ్చిశాస్త్రులవలన తర్కశాస్త్రమును జదివితిని. ఆ సద్గురువులయొక్కయు [illegible] వేశ్వరుల యొక్క కరుణచే నిప్పటికిని అత్యద్భుతసూక్త కావ్యశాస్త్రార్థములు నాచేత [illegible] మరువబడలేదు. అట్టి సద్గురులు [illegible] కావ్యశాస్త్రాదులు నాకు జెప్పిరి.

"[illegible] ముని సమానులగునట్టియు మహాత్ములగునట్టియు [illegible] నాకు సకల [illegible] దీక్షాచార్యులును [illegible] లగునట్టియు [illegible] సకలనిగమ రహస్యార్థములకెల్లనట్టియు [illegible] గారు నాకు సాంఖ్యాద్యాచార్యులును బ్రహ్మవిద్యామహోదయులును"

మదీయసోదరి భావుకుల గృహమునందు — ఇందుపల్లిగ్రామమునందు ప్రాతఃకాలమునందు స్నానసంధ్యాది కృత్యములు, పిమ్మట ఉపనిషత్పాఠము [illegible] ధనము [illegible] మధ్యాహ్నమునందు శాస్త్రపాఠము తదనంతరము ప్రతిదినరాత్రియందు పురాణపాఠము రాత్రి [illegible] శాస్త్రాభ్యాసము అనంతరము [illegible] స్తోత్రపారాయణాదికము ఈరీతిచేత పరమేశ్వరానుగ్రహ [illegible] కృపాలబ్ధ సౌఖ్యాతిశయములను [illegible] కాలము గడిచినది. ఆ వేళలకు రసికులగునట్టి విద్వన్మహాగ్రగణ్యులతోటి [illegible] కోటి సిద్ధాంతకోటి కరణమునందియు తుష్టిపుష్టి ప్రధానమగునట్టి మద్భాగ్యవిశిష్టమగు శరీరమునందు [illegible] సద్గురువుల నికటమునందు శాస్త్ర [illegible]

మహాభాగ్యముతోటి సంగీతోపాసనవల్లనుండియు కర్తవ్యానుష్ఠానమువలన బుట్టిన సౌఖ్యము ప్రత్యక్షమహానుభవయుక్తమైనది.

పార్వతీ పరమేశ్వరుల భక్తులగు మాతండ్రిగారికి కైలాసయాత్రాకాలము సమీపించగా అమలాత్మ బంధువర్గమును స్వగ్రామస్థుల నందరను ప్రవేశించితిని. సజ్జనకులు సోమవారము నాడు చంద్రశేఖర నామస్మరణముచేయుచు మహాత్ముడు మాతృస్థానమునందున్న కైలాసమును నాయొక్క హస్తముల నిక్షిప్త శిరస్సుగల వారలయి పొందిరి. మదీయ రాహుదశయొక్క ఆదియందు పితృమరణము రాహుదశయొక్క అంతమునందు మాతృమరణము కలిగినది. లోకస్తుత్య పాదయుగళము గలిగినట్టి పతివ్రతాశిరోరత్నమగు మాతల్లిగారు అనగా సుబ్బమాంబ భర్తృసాలోక్యమును పొందెను. మదీయ మాతృదేవత మహాత్మాపహతిచే నిర్వాదినట్టి స్వకీయాభరణములను తన పౌత్రీపుత్రుల వివాహములయందు బహుపర్యాయముల నొసంగినది. మాతండ్రిగారి యాజ్ఞ నవలంబించి యిచ్చినది. మదీయ మాతృదేవత మాతండ్రిగారిని ప్రథమవయస్సంబోధమునుంచి ఎరిగేది. లేశమయినను కఠినవాక్యమును బలుకునది కాదు. సత్యవాక్యమయినను భర్తయొక్క మనస్సునకు అసహ్యకరమగు వచనమును బలుకునది కాదు. పతిభక్తి శివభక్తి రూపులగు మదీయ జననీ జనకులకు నేను సర్వదా నమస్కరించుచున్నాను. పతిభక్తి మహాత్మ్యమూర్తి యయినది. పరమశివభక్తి మదీయ జనని రూపమును బొందినది.

నేను పావర్రు గ్రామమును ప్రవేశించినప్పుడు నాయొక్క భార్య దశవత్సరప్రాయ వయసునందు మదీయ భక్తిరహస్యయయి తనతండ్రిగారి గృహమును పరిత్యజించి నాయొక్క గృహమును నేను ప్రవేశించినది. తండ్రిగారియొక్క శుశ్రూషా భాగ్యము నాయొక్క జన్మాంతరీయ పూజాఫలమునుంచి. విద్యాభ్యాసంగము జేయుచున్నట్టి నాచేత పొందబడలేదు. కాబట్టి నాజన్మము వ్యర్థమయినది.

పవిత్రమగు గిడుగు వంశమునందు బుట్టినట్టి మదీయ సోదరి భర్తయగు పురుషోత్తముడుగారును, మమ పుణ్యాగ్స్యరాశి మదీయ సోదరియగు చంద్రమ్మగారును ఇద్దరును స్వకుటుంబసహితులై మాయొక్క కుటుంబ సంగతులు సంగీతశాస్త్రమయి సంపూర్ణదయాయుక్తులయి వత్సరత్రయమునందు మదీయ గ్రామమగు పావర్రునందుండిరి. అనుకూలముగా నాయొక్క సంగీతము వెనువర్చి తిరిగి యిందుపల్లి గ్రామమును ప్రవేశించిరి. తమయొక్క అనేకసంవత్సరములనుండి ప్రతిదినమందు వాల్మీకీయ రామాయణార్థమును చెప్పుచున్నట్టియు, నాకు కావ్యాది గురువయినట్టియు, గోర్తి వేంకటశాస్త్రులవారికి శ్రీపురుషోత్తముడుగారు భూమిదానమును జేసిరి. వేంకటశాస్త్రులవారి యొక్క కుటుంబమును బహుకాలము పోషించిరి. పురుషోత్తముడుగారి అనంతరము వాల్మీకి రామాయణ పారాయణ మొనర్పుచుండిరి. తావజ్జీవితము వేంకటశాస్త్రులవారి కుటుంబమును పోషించుచుండిరి. పుల్లె దక్షిణామూర్తిశాస్త్రి, అక్కెళ్ల రామబ్రహ్మశాస్త్రి, ముష్టి రామస్వామిశాస్త్రి మొదలగు బ్రాహ్మణ కుమారులు నావలన విద్యను కోరినవారయి నాసమీపమును గూర్చివచ్చిరి. అట్టి విద్యార్థులకు దయాన్వితుడనయి కావ్యాది పాఠములను చెప్పితిని. బహువత్సరములయందు అట్టి శిష్యులకొరకు అసాధారణ వ్యాసభారతము కావ్యాది పాఠములను జెప్పితిని. ఆశిష్యులు సాహిత్యసారజ్ఞులయినారు. అనేకమంది విద్యార్థులలో గొందరు విద్యార్థులు అనగా పుల్లె దక్షిణామూర్తిశాస్త్రి, అక్కెళ్ల రామబ్రహ్మశాస్త్రి, ముష్టి రామస్వామిశాస్త్రి మొదలగు గొందరు ప్రతిదినము దివారాత్రములయందు మదీయ గృహమునందే భోజనవ్యాపారము నొనర్చుచుండిరి. అప్పుడు నాభార్య సంతుష్టచిత్తురాలయి సర్వకాలాది కృత్యమును జేయుచుండినది. నాయొక్క విద్యార్థులు ఎవరనగా దక్షిణామూర్తిశాస్త్రి వేలివర్తి అనంతరామశాస్త్రి మొదలగు శిష్యులు నాసన్నిధియందు. మదీయ గృహమునందే భోజనమును చేయుచుండిరి. ఆకాలము

నేమ నాభార్య తనకు వస్త్రాలంకారాది విచార శూన్యురాలయి యుల్లప్పుడు సంతుష్టాంతరంగురాలయి క్షేత్రాటనయాత్రాది వ్యాపారములయందు చాతుర్యము గలదై పాకాది సర్వ వ్యాపారములయందు లేశము శ్రమ శూన్యురాలయి ప్రవర్తించినది. మరియు భార్య నవరాత్రాదిక దీక్షా కాలములయందు అంగా మంత్ర పురశ్చర్యాది కాలములయందు నాతోఁ గూడ తానును నిత్యము మత్సేవకురాలయి ఉపవాస వ్రతదీక్షలను బొందినది. నాభార్య పతిహిత గుణాభిరామయై నిత్యము పతిసేవా తత్పరురాలయి శ్వశ్రూభక్తి సమేతయై అత్తగారియొక్క వాక్యానుసారమైనట్టి సంచారము గలదై ప్రవర్తించినది. పుత్రుడు దక్షిణామూర్తి మొదలగు శిష్యులు నాభార్యయందును నాయందును మాతాపితృభక్తిని పరాకాష్ఠనున్నట్టి వారలయి విద్యాభ్యాసాంతరంగులయి మరియు సంసారాది వ్యవహారాది కృత్యనిరతులయి ప్రవర్తించిరి.

వల్లా సోమయ, కట్టా పెదవెల్లిగారు, కట్టా వ్యాదు, కొప్పు సేది సుబ్బాయి, మాచుబండి శేషప్పగారు, ఉమామహాలక్ష్మిగారు, తోలవనము, కశింతం మంకేశ మొదలగు అనేక భృత్యులు బహుకాలమునుండి వారి కుటుంబములతో గూడినవారలయి మదీయ భూమిస్థితము లయినట్టి సేవ ధనవ్యయము చేకట్టించినట్టియు గృహములయందు యున్నవారలయి నాకు బహుకాలము భృత్యకృత్యములను చేయుచుండిరి.

మాతామహుడిగారియొక్క బాల్యకాల పర్యంతము దేశపాండ్యాధికారము గలదు. ఆ దేశపాండ్యాధికార భావమునందు గొరవెన్నంటువారు ప్రతిసంవత్సరము నందు మా పెదతండ్రిగారు యయిన శ్రీ శేషలింగముగారి జీవితకాలము పర్యంతము ప్రతి సంవత్సరము నను రూపాయలు యిచ్చుచుండిరి.

శ్రీ మేధాదక్షిణామూర్తి పరబ్రహ్మ కటాక్షము వలన నా బాలుడగు యందు పుత్ర ప్రియము పుత్రికాప్రాప్తియును ప్రధానముగా బట్టెను. శ్రీమాతృ సేవా వైరాగ్య అంతరమునందు మరియు పుత్రులకు ఆంగ్లేయ భాషాజ్ఞానము గాఢముగ శ్రీబెతా పరాధట్టారికా కరుణా సమేతమయి మరియు ద్రావిడ పుత్రాదులతోఁ జేరి గాయకు హిందూ ధర్మ ప్రచారమున్నట్లు చేసినది. చెప్పలి లక్ష్మీనారాయణప్ప జిల్లా నోట్సు బత్తులగారు వలన భగవద్గీతా భాష్య వివరణమును చేయుచు వచ్చుచున్న కాలమునందు లక్ష్మీనారాయణప్పగారి సత్కీర్తి తీరపోనామము గలవాడనయితిని. పిమ్మట చెన్నపురికి నేను కాంగ్రేయ భాషానాటకాలయందు సర్వసంగ్రహము కాలమునందు సంస్కృత భాషాధ్యాపకుడనైతిని. పిమ్మట వాక్సి శ్రీనివాసరావు పంతులు విద్యాభిలాషాంధ్ర గ్రంథములను చేసితిని. ఆ కాలమునందు మదీయ శిష్య పుత్రుడు దక్షిణామూర్తి గారి కన్య సుబ్బమ్మగారికి వివాహమును చేయుచున్నానని కోత్సాహ ప్రకారముగా బహుళ ధనవ్యయములచేతను చేసితిని. వాక్సి శ్రీనివాసరావు పంతులు తనకు కారోనిమిత్త వ్యాఖ్యానమును చెప్పితిని. పిమ్మట అట్టి శ్రీనివాసరావు పంతులు మొదలగు దొరగారితోఁ జేరి మదీయ పాండిత్యమును కొనుక్కొని బోధించిరాజమహేంద్రపురస్థ గాయత్రీ కాలేజీపాఠశాలయందు దేవభాషోపాధ్యాయునిగా ప్రవేశమును చేయించెను. అట్టి కాలేజీ పాఠశాలయందు సంస్కృతాధ్యాపకాధికారమునందు పదిరెండు సంవత్సరకాలము పుత్రపౌత్రాదులతోఁ జేరి సుఖముగానుంటిని. అట్టి వారియొక్క సుఖమునకు దూరముగాక యుండెను.

పిమ్మట ఆకాలమునందు చంద్రమౌళి శాస్త్రి యను పుత్రుడు, సోమసుందరశాస్త్రి యను పుత్రుడుగలిగిరి. పూర్వమునందు గౌరీమాణిక్యాంబ, సీతామాణిక్యాంబ, గన్నమాణిక్యాంబ అను పుత్రికలు కూడ మాణిక్యాంబ, పద్మనాభమాణిక్యాంబ యను పుత్రికాద్వయమును గలిగిరి. కాశీ సంస్కృతోపాధ్యాయత్వకాలమునందు పదిరెండు పుత్రీపుత్రులకు వివాహాది శుభకర్మములు జరిగినవి. అట్టి సుఖమును నేమి చెప్పుదును. దేవకార్యవలనందు మిక్కిలి అపకీర్తి మహాభాష్యము నాది మంత్రశాస్త్రాది విద్యలందు శ్రీమద్భాగవతాది గ్రంథములను నేర్పితిని.

భాష్యార్థ పరిశీలనము, బాహ్యార్థ్వయము, భ్రాతృ భ్రాతృసోదర పుత్రపౌత్రాది బంధుపోషణముగలిగినది.

ఆ కాలమునందు నాయొక్క జ్యేష్ఠపుత్రుడగు గౌరీ మాణిక్యారావు బి. య్యే పరీక్షనిచ్చి బందరు జిల్లా కల్కటరు దొరవారి కచేరిలో ఉద్యోగమునందు ప్రవేశించినాడు. నా జ్యేష్ఠకుమారుడగు గౌరీమాణిక్యారావు ఉద్యోగములో ప్రవేశించినది మొదలుకుని మదీయ మహాకుటుంబక పోషణకార్యములయందు సహాయముగలవాడయినాడు. అందుచేతనే కుటుంబపోషణము పుత్రాదుల యధ్యయనము లెస్సగ జరిగినది. పిమ్మట రత్నమాణిక్యారావు నామధేయముగలిగినట్టి మదీయ తృతీయపుత్రుడు బి. య్యే పరీక్షా నిపుణుడయి బందరుజిల్లా కల్కటరు దొరగారి కచేరిలో ఉద్యోగమునందు ప్రవేశించినాడు జ్యేష్ఠపుత్రతృతీయ పుత్రులయొక్క నిర్బంధమునుంచి సంస్కృతాధ్యాపకోద్యోగవిరామమును బొందితిని. పిమ్మట వత్సర చతుష్టయకాలమునందు భార్యా చతుర్థపుత్ర సోమసుందర, జ్యేష్ఠపుత్ర పుత్రశివశంకరసమేతుడనయి తృతీయపుత్రునిచే పోషింపబడుచు తృతీయపుత్ర సంనిధానమందుంటిని.

తృతీయపుత్ర సంనిధానమునందు నేను నున్నప్పుడు నాయొక్క జ్యేష్ఠపుత్రుడు తన సోదరుడగు సోమసుందరమాణిక్యమునకు తన జ్యేష్ఠకుమారుడగు శివశంకరరావునకు ఆంగ్లేయవిద్యానిమిత్తము ప్రతి మాసమునందు అంతరంగోపాధ్యాయులకు బహిరంగ పాఠశాలోపాధ్యాయులకు చాలినట్టి రూపాయీలను చతుర్వత్సరకాలపర్యంతము యిచ్చుచుండెడి వాడు. ఇదిగాక నేను బందరులో నివసించనప్పుడు నాయొక్క తృతీయపుత్రుడు స్వల్పవేతనముగల నుద్యోగమునందున్నప్పుడు గూడ ప్రతిమాసమునందు కొన్ని సంవత్సరములయందు రూపాయీలను యిచ్చుచుండెడివాడు.

చతుర్థపుత్రునియొక్క వివాహమునందు తృతీయపుత్రుడు సహస్రసంఖ్యాకరూప్యములను జ్యేష్ఠపుత్రుడు శతద్వయసంఖ్యాకరూప్యములను నిచ్చెను.

నాయొక్క జ్యేష్ఠకుమారుడు దనయొక్క ద్వితీయ పుత్రికా వివాహమునందు తల్లిదండ్రులయినట్టి మా, యుద్దరిచేతను లక్షవర్తి నామక మహోత్సవమును బహుధనవ్యయముచే జేయించినాడు. నాయొక్క తృతీయ, పుత్రుడును తనతల్లి తనసోదరుడు సోమసుందర మాణిక్యారావు తనభార్య తన నౌకరు ఈ నలుగురితోను, గూడినవాడయి విస్తారధనమును ఖర్చుపెట్టి శ్రీరామేశ్వర సేతుయాత్రను జేసెను. నాతృతీయపుత్రుండు అట్టి దివ్యక్షేత్రమగు సేతురామేశ్వరమునందు తల్లిచేతను భార్యచేతను ప్రత్యేకగోదానద్వయమును జేయించెను. భార్యాసమేతుడయి దాను సుబ్రహ్మణ్యేశ్వర ప్రతిష్ఠను జేసెను. తల్లియందు సద్భక్తిగలిగినట్టి తృతీయపుత్రుడు మాతాజ్ఞాప్రకారము మాత్రాది చతుష్టయయుక్తుడయి బహుళధనవ్యయముచే నొనర్చిన కాశీ మీనాక్షీ సుందర, వెంకటేశ్వరతిరుపతి మొదలగు ననేక దివ్యయాత్రలను సేవించెను. నా యొక్క తృతీయపుత్రుడు శ్రీరామేశ్వర దివ్యయంతరమునందున్నట్టియు బ్రహ్మహత్యాది సకల పాపనివర్తకమగునట్టియు నత్యంతపావనమగునట్టియు పరిశుద్ధమగు కోటితీర్థమును గ్రహించి నాకు నభిషేకమును జేసెను.

శ్రీచెన్నపట్టణపురమునందున్నట్టి పాఠశాలయందు (యింజనీరింగు కాలేజియందు) విద్యావిశేషమును బొందుటకు మనసుగలవాడయి నాయొక్క చతుర్థపుత్రుడు చెన్నపట్టణపురమును ప్రవేశించెను. అట్టి చతుర్థపుత్రునికి నాయొక్క జ్యేష్ఠకుమారుడు అనేక శతసంఖ్యాక ధనము నిచ్చెను.

వేదము అపౌరుషేయము పౌరుషేయము కాదు. ఆ వేదమునకు పరమేశ్వరుడు కర్తయగుచున్నాడు. వేదమునకు మనుష్యకర్తృకత్వము అనేకయుక్తులచేత నాచేత పూర్వమునందు తిరస్కరింపబడినది. నాచేత చేయబడినట్టి వేదాంతడిండిమమను సద్గ్రంథమును నిరహంకారకబుద్ధిచేత చూడవలయును. తమకు ఆత్యంతిక శ్రేయస్సు నాలోచించవలయును. వేదము మనుష్యకర్తృకము కాదు. గనుకనే

మనుష్యుని ప్రసిద్ధిలేదు. వేదము పరమేశ్వరకర్తృకము గనుక నే పరమేశ్వరుని ప్రసిద్ధి గలదు. ఈలోకమునందు సూర్యసిద్ధాంతాది జ్యోతిష గ్రంథకర్తల యొక్కయు ప్రసిద్ధి గలదు. న్యాయ వైశేషిక వ్యాకరణ మీమాంసా వేదాంత సాంఖ్యయోగాది శాస్త్రకర్తల యొక్కయు మన్వాది స్మృతుల యొక్కయు గృహ్యసూత్రాది సూత్రముల యొక్కయు పురాణముల యొక్కయు రామాయణాది కావ్యముల యొక్కయు నాటకాది గ్రంథముల యొక్కయు భారతాదీతిహాసముల యొక్కయు కర్తల యొక్క ప్రసిద్ధి సర్వదేశములయందు గలదు. వేదము సర్వవిద్యలకు మూలము. సర్వవిద్యలు వేదమునకు వ్యాఖ్యానములు. అట్టి వేదమునకు మనుష్యుడు కర్తయైయుండిన యెడల అట్టి మనుజుని యొక్క ప్రసిద్ధి లేకపోవుటయు యేప్రకారముగాను సంభవింపదు. శ్రీమన్నారాయణకుక్షిగత సర్వప్రపంచము తదీయ వక్షస్స్థిత కౌస్తుభమాణిక్యమునందు ప్రకాశించుచున్నది. అటులనే మదీయ సర్వశాస్త్రసామరస్యబోధ కౌస్తుభ గ్రంథమునందు సర్వశాస్త్రబోధ్యసారార్థము ఏకమైనదిగా ప్రకాశింపబడుచున్నది. సర్వశాస్త్రములకు సామరస్యము, సద్గురూపదేశమునుండి జ్ఞాతవ్యము. ఇతరప్రకారముచేత సర్వశాస్త్రసామరస్యము బోధింపబడదు. సర్వశాస్త్ర సామరస్యజ్ఞాన నిమిత్తము నాచేత సర్వశాస్త్ర సామరస్యబోధ గ్రంథము చేయబడినది. ఆగ్రంథమును లెస్సగా నాలోచింపవలయును.

ఒకానొక వజ్రప్రభాఖ్య ప్రబంధము నాచేత చేయబడినది దానిని జూడవలయును. దానియందు వేదశాస్త్రోక్త కర్మవిచారము చేయబడినది. కర్మకరణ మావశ్యకమనియు కర్మాకరణమునందు ఐకాముష్మిక ఫలములు సంభవింపవనియు సహేతుకముగా జెప్పబడినది.

నాచేత భక్తిసుధానిధి యనెడు సద్గ్రంథము చేయబడినది ఆగ్రంథమునందు యావద్భక్తిభేద ప్రపంచము చేయబడి లెస్సగా విచారింపబడినది. కర్మకరణ మావశ్యకమనియు కర్మాకరణమునందు ఐకాముష్మికఫలములు సంభవింపవనియును సహేతుకముగా జెప్పబడినది.

పరమేశ్వరభక్తి యనగా పరమేశ్వరునిచే జెప్పబడినట్టి వేదప్రకారముగా సంచరించుటయు. భగవద్వాక్యముల నతిక్రమించి స్వేచ్ఛాసంచారము భగవద్భక్తి యనబడదు.

కరచరణాదివిశిష్టులగు మనుష్యులచేత తమకు స్వర్గాపవర్గాద్యుత్తమలోకకాములచేత వేదబోధిత మంత్రప్రకారము విగ్రహారాధనమును జేయవలయును. నాచేత చేయబడినట్టి విగ్రహారాధన స్థాపక గ్రంథము యోగ్యమయినదా లేక విగ్రహారాధన నిరసనమగు గ్రంథము యోగ్యమయినదా బాగుగా నాలోచింపవలయును. మృద్దారుమయశిలాదులు దేవరూపములు గలవి యగుటలనగును. మృద్దారు శిలాదులకు ఈశ్వరత్వము జూడబడుచున్నది. కాబట్టి ఆవస్తువులకు దేవత్వమెటుల సంభవించును? భగవంతుడు సర్వవస్తువ్యాప్తుడగుటవలన మృద్దారుశిలాది వస్తువులయందు చేయబడినట్టిపూజ భగవంతుని పూజయే యగును. అట్టి వస్తువులయందు భగవద్వ్యాప్తిచేత పూజచేయబడుచున్నది. శిలామృద్దారు దృష్టిచేత పూజచేయబడదు. మనచేత భగవత్పూజ యెచ్చట చేయబడదగినది అట్టి స్థానమును జెప్పుము? అట్టిస్థానము లోకాతీతమయినయెడల మనలచేత వర్ణించుటకుగాని యూహించుటకుగాని శక్యము గాదు. పూజ మానసికమంటివా కల్పిత పుష్పాది వస్తువులును కల్పిత భగవద్రూపమును మిథ్యాభూతములగుటవలన అట్టిపూజ మిథ్యయగును. అట్టిపూజకంటె భగవత్పరిణామవస్తువులగు మృద్దారుశిలాదులయందు భగవత్పూజ భగవత్పూజయగుచున్నది. ప్రపంచము భగవద్వ్యాప్తమని వేదాంతులును భగవత్పరిణామమని ద్వైతులును జెప్పుచున్నారు.

కరచరణాది విశిష్టమగు దేహము భగవంతునిచే పరిపూర్ణకటాక్షముచేత మనలకు నివ్వబడినది. పశుపక్ష్యాదులకువలె విషయానుభవముకొరకు నివ్వబడలేదు. భగవత్పూజార్థమై నివ్వబడినది. భగవం


నిదయుక్త - బూజనుండు హస్తయుగమూ ముఖ్య సాధనము, శుకన్యాయు జిహ్వాయూ సాధనములు— సచ్చిదానందరూపుడగు దేవునియుక్త. పూజ విగ్రహార్చనమునందు దేని యందు జేయదగినది.


లోకమునందు సర్వవస్తువులయందు సచ్చిదానందరూపుడగు భగవంతుడు ప్రకాశించుచున్నాడు. భగవంతుడు స్థూలాకారుడు కాడు సూక్ష్మాకారుడు అసూక్ష్మాకారము మాయచేత భ్రాంతులకు గానరించుచున్నది. వేదబోధితమంత్రములచేత నిగ్రహస్థ భగవత్సాక్షాత్కారముకొరకు స్వర్ణ బిల్వ తులసీ పుష్పాదులచేత భక్తియుక్తమనోయుక్తమై భగవత్పూజ చేయగలిగినచో. లోకమునందు సర్వజంతువులకు భగవత్సాక్షాత్కారము సంభవించిన యెడల యేకోరిక లభించదు! అన్నియు లభించుచున్నవి. సద్గురూపదిష్టమార్గముచేత—జ్ఞానవిశిష్టపూజ—భగవత్సాక్షాత్కారహేతువని శ్రుతిస్మృత్యాదు లుద్ఘోషించుచున్నవి.

వేదాంతడిండిమ- వజ్రపథ- భక్తిమార్గానుష్ఠాన- విగ్రహారాధ స్థాపక- సర్వశాస్త్రసామరస్యబోధకశాస్త్రవిధ— మహేశ్వర చతుర్దశసూత్ర మహాభాష్యాంతరార్థప్రకాశికాద్యనేకగ్రంథములు నాచేత వ్రాయబడినవి గలవు. సకలగ్రంథములలోను సర్వశాస్త్రసామరస్యముతో గూడినట్టి శాస్త్రగ్రంథము మిక్కిలి గొప్పది. శ్రీ మేధాదక్షిణామూర్త్యానంద విహారి స్తోత్రము నాచేత చేయబడినట్టి గ్రంథములలో మొదటిది. హిమ్మట శివపాదస్తవము మొదలగు అనేక స్తవములు నాచేత చేయబడినవి.

కదాచిత్స్వప్నమునందు అమరేంద్రమునీశ్వర పంచాస్య పాదారవింద ద్వయుండగు భగవంతుడు మత్స్వప్నమును బొంది అజ్ఞాన నాశనకారిణి యగునట్టియు విమలాత్మ విద్యారూపిణి యగునట్టియు అనవద్య మహావిద్య విద్యను నాకు నుపదేశించెను. అశేష నిగమాగమ హంసరూపిణియగునట్టియు శ్రుతిశిరోవిరాజమాన దివ్యరూపిణియగునట్టియు, శ్రీ బ్రహ్మగర్భ సరసీరుహ చక్రమధ్య సంస్థయగునట్టియు అద్య బ్రహ్మవిద్యను శ్రీ కేశవాది హంసనామ సమసంవత్సర కాలమునందు నాకు జన్మప్రభృతి చతుర్వింశతి వత్సర కాలమునందు నుపదేశించెను సుధా సముద్రలహరీ తుల్యయగు మత్కృత శ్రీ మేధాదక్షిణామూర్త్యానందలహరిని నావలన విని భగవంతుడు అంగీకరించెను.

నా జాతకము





బృహస్పతి లగ్నకేంద్రమందును శుక్రుడు చతుర్థకేంద్రమందును ఉండి సప్తమకేంద్ర దశమకేంద్రములను చూచుటచేత షట్శాస్త్రపాండిత్యము కలిగినది. లగ్నచతుర్థసప్తమ దశమకేంద్రములు రెండు శుభగ్రహయుక్త వీక్షితములు గాన పాండిత్యాద్యభ్యుదయము కలిగినది. వివాహమునందు బుధునితో కూడుకొని రవియున్నాడు. చంద్రుడు వృషభమునందున్నాడు. కుజుడు కర్కాటకమునందున్నాడు.

మీనమునందు నీ కర్కాటకమునకు వచ్చినాడు. బృహస్పతి లగ్నమునందున్నాడు. అంశ మండలియందు శనైశ్చరుడు కర్కాటకమందున్నాడు. శని కన్యయందుండి శుక్రుని చూచుచున్నాడు. కాబట్టి ఈ శాస్త్రప్రకారము ముని సామ్యము సంభవింపవలసినది. లిఖ్యమానములు కొంచము అనుభవసిద్ధములుగా నున్నవి. లగ్నగురునివలన శివభక్తియు బుధునివలన విష్ణుభక్తియు సూర్యునివలన బ్రహ్మభక్తియు ఈ మువ్వురికి సంబంధమున్నందుచేత బ్రహ్మవిష్ణుమహేశ్వరులయందు సమబుద్ధియు, గురుడు లగ్నమునందుండుటచేత శివభక్తి ప్రాధాన్యము గలిగినది. విశ్వావసు సం॥ర ఫాల్గుణబహుళ ౧౦ తో శనిమహాదశ సమాప్తము కాగలదు. పిదప బుధమహాదశ.

కళత్రస్థానము—భాగ్యస్థానము సప్తమము—ఆ సప్తమస్థానము గురునిచే చూడబడుచున్నది. ఆస్థానాధిపతి యగు శుక్రుడు కళత్రస్థానమునకు కర్మస్థానమయిన దశమస్థానమందున్నాడు. కళత్రకారకుడగు చంద్రుడు ఉచ్చస్థానమునందున్నాడు. కాబట్టియే, వ్రతోపవాసాది నియమములు గల పతివ్రతయు నైనట్టి నానావ్రతములు కళత్రమునకు సిద్ధించినవి. కళత్రస్థానాధిపతి శుక్రుడయి గురునిచే చూడబడిన దీని వలన భార్య ధర్మశీలురాలు పతివ్రతయు నగును. కళత్రాధిపతి యగు శుక్రుడు చతుర్థకేంద్రమందున్నాడు. కళత్ర స్థానము గురునిచే జూడబడుచున్నది. శుభాంశ శుభరాశియందున్నాడు. కాబట్టి భార్య పతివ్రతయు బహు నిందితవాక్యములు గలదియును పుత్రపౌత్రాదులు గలదియు నయినది.

లగ్నమునందు గురుడు కుటుంబమునందు అనగా ద్వితీయమందు చంద్రుడు సప్తమమును గురుడు చూచెడిది సప్తమాధిపతి శుక్రుడు ఈ హేతువులచేత నాకు బాల్యమునందే వివాహమయినది. చంద్రునకు ౧౧ వ స్థానమందు గురుడున్నాడు. కాబట్టి సుఖియు ప్రభువు నిరోగియు అయినాను. గురుడు లగ్నమందున్నాడు. నానాశాస్త్ర మహాగహన్య పాండిత్యము సుఖ సంజీవన పుణ్యాత్మత్వము సకల ప్రభుస్తుత్య చరిత్రత్వము సంభవించినవి.

ఈ జాతకమునందు మారకగ్రహము శాస్త్రప్రకారము నిర్ణయించుట మిక్కిలి దుర్ఘటము గానున్నది ఎందుచేతననగా సుకృతి తత్త్వార్థప్రకాశక గ్రంథము లనేకము లున్నవి. ఆ గ్రంథము లున్నంతవరకు నేను జీవించియున్నట్లే గావున మారకగ్రహ నిర్ణయము లేకపోయినది. చిరంజీవులును సకలైశ్వర్యవంతులు నగు నాపుత్రపౌత్రాదులు బ్రాహ్మణ్య శ్రీమంతాదులుగను ఆ గ్రంథముల నచ్చువేయించి మాటిమాటికి ప్రచురపరచుచుందురుగాక!

భగవంతుడు నాజాతకమును నావలన విని నాజాతకమును అనేక చక్రములను వ్రాసి పరిశీలించి నాయొక్క జన్మలగ్నము మేషలగ్నమని జెప్పెను. మీనలగ్నము కాదని జెప్పెను. నాతండ్రిగారిచేత వ్రాయించబడినట్టి నాయొక్క జాతకమునందు మీనలగ్నము వ్రాయబడినది. పిమ్మట భగవంతుడు మంచి కుమారుడు గలుగగలడని యాశీర్వదించిరి.

శ్రీపరమేశ్వర ప్రసాదసిద్ధిరస్తు

తారతమ్యము

[పండ్యారం వెంకటసుబ్బయ్యగారు]

(యువకవిమండలి)

ఏవిశాలస్థలంబుల కేగిరేని
చేతము విశాలరహిత తాన్ని కనబో
గేహముల శాలశాలల స్థలాతిరిక్త
శోభ గుర్తించి పాడు విశుద్ధహృదయ

నీలాకాశము నంటియుండి తెలిపూ
నిర్దంపు వెల్గుల్ తమః
కాలోగ్రద్రుమ ఛాయలందుఁ గూర్కొన మహీ
కాంతావబోధమ్ముగా.

నోలింగూర్చ పుడుచ్చుటల్లను మహోన్న
దూర భూభృద్ధరీ
జాలాంతర్విల సత్సుదీప కళికా
సంకాశముల్ దృశ్యముల్
ఆ తేజోవితతోడు కాంతులును తెక్కా!
ప్రశమూన్యాపనీ
జాతి స్నిగ్ధ లతాగ్రలంబి హిమతోయ
స్వచ్ఛ బిందూత్కర

శ్రీతోం బోలన్; జ్యోత్స్నమునంగు వెలుంగుం
జిహ్వాతీ పూర్వాప్తి వి
ఖ్యాతిన్ జూపంగ లేము గాని యివి యుంచా
రెంత దుఃఖ్యము న్నగే!
ఆ విశాలస్థలంబున యందు సర్వ
మేకమై పోవు నీభేద మింతియుతె
గీతముల నావిశాల స్థలాంతరమ్మ
శోభ గురియించి పాడు విశ్వగగనము

రూపక సర్వస్వము

1 [భమిడిపాటి సూర్యనారాయణశాస్త్రి గారు]

2 [మహాభాష్యం సుబ్రహ్మణ్యశాస్త్రి గారు]

(గతిసంచికానుబంధము)

ప్రపంచక ప్రస్తుతస్థితి

ఈ యిరువదవ శతాబ్దమున ప్రపంచమునందలి ప్రధానదేశములయందలి ప్రజలెల్లరు నాగరికులును, నాగరికాగ్రణులును, నాగరికశిఖామణులుగను నున్నారు. పాశ్చాత్యులు ప్రకృతిశాస్త్ర జ్ఞానాభివృద్ధిచే గలిగిన పరిశోధనాదుల ప్రభావముచే పంచభూతముల వశవర్తులుగ జేసుకొనియున్నారు. వివిధ శాస్త్ర శోధోద్బోధక గ్రంథరాజములతోడను, భాషాపోషక కోశసంచయములతోడను తమ వాఙ్మయములను బలపరచుకొనియున్నారు, వేయేల, యినుపమార్గములు, ధూమశకటములు, ధూమనౌకాదులు, విద్యుద్యంత్రవిశేషములు, వాయువిమానములుమున్నగువానిచే దేశ, కాల, భేదములనిర్మూలించియున్నారు మారుమూలల నివసించు యజ్ఞానజాతులుకూడ లోకజ్ఞానపూర్ణులై, నాగరికాగ్రగణ్యులై వెలయుచున్నారు. ఇట్టిస్థితిలో మన యాంధ్రదేశము పెక్కువిషయములలో భారతభూమితో పాటు నాగరకతవిషయమున వెనుకబడియున్నది. ఆంధ్రులు వంగ మహారాష్ట్ర ఘూర్జర, ద్రవిడాది భారతీయులకంటెను విద్యావిషయమునను, యితరనాగరకతా విషయములలోను వెనుకబడియున్నారు.

ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రమును విశ్వవిద్యాలయమును నేర్పడినంగాని వారైక్యత ప్రత్యేక వ్యక్తిత్వమును జూపజాలరు. ఆంధ్రుల సారస్వతము అందు ముఖ్యముగ నాటకములు కేవలానుకరణమాత్రములుగ నున్నవి గాని స్వతంత్రవ్యక్తి ప్రతిబింబితములుగ నుండలేదు.

ఆంధ్రభాషయందు పందొమ్మిదవ శతాబ్దాంతమువరకు నియమబద్ధములగు నాటకములు గాని తత్ప్రదర్శనములు గాని లేకుండినవి. అక్కాలమున నాంధ్రదేశమున వీధిభాగవతములు ప్రబలియుండినవి. శ్రీకృష్ణపారిజాత మనబడెడి కృష్ణభాగవతము శ్రీమదాంధ్ర మహాభాగవతాష్టమస్కంధమందలి సముద్రమథన కథాప్రదర్శనమగు గొల్లవేషము, మొదలగు శ్రీవిష్ణులీలల పద, పద్య, గద్యారూపక సంవాదరూపమున జనవినోదమునకై వీధులలో ప్రదర్శింపబడుచుండెడివి, రామాయణకథను ప్రతిమా నాట్యరూపమునను, భారతవిరాటపర్వకథలుకూడ [illegible]

బొమ్మలాట యను పేర ప్రదర్శింపుచుండిరి. వీథిభాగవతప్రదర్శనములయందలి నృత్యగానములు భరతశాస్త్రమనుసారముగను శిక్షితములయినను, అభినయముమాత్రమయ శాస్త్రానుకూలముగ వాచకాంగిక నేత్రాదులచే భావరసాదుల ప్రకటిత మగుచుండెను. రంగప్రసాధన విభవయుక్తము గాకుండుటచే నానాటికి నాటుగ దోచసాగినవి. అనేకంబులు లఘుకాలాంగ వైభవాది విశేషములు కలిగి స్వల్పకాలములలో నాప్ర ప్రహ్లాద, రామ, సారంగధర, చంద్ర, మార్కండేయాది నాటకము లను పేరులతో వివిధపురాణగాథలు వీథినాటకములుగ ప్రదర్శింపబడసాగినవి. ఇందును రంగప్రసాధన వైభవము స్వల్పము. వీథిభాగవతనాటకములయందలి పాత్రములు స్వగీతల గూర్చియు మాట స్పష్టియే ప్రధానము గాకుండుటను వారగుటచే నౌచిత్య, రసపోషణ, భావప్రకటనాదుల నంతగ విచారింపనవకాశము లేకుండెను. ఇట్లుండగ నాంధ్రదేశమందలి ముఖ్యనగరములకు ధార్వాడ నాటకసమాజమువారు విచ్చేసి, చిత్రాగ్నిత రంగాలంకరణాదులతో పెక్కునాటకముల ప్రదర్శించి యాంధ్రలోకమునకు నాటకాభిరుచి కలిగించిరి. ఇక్కాలమున నాంగ్లపండితకవులుగూడ ధార్వాడ నాటకసమాజమువారి నాటకముల గాంచి యుత్సా ప్రదర్శనార్హములగు నాటకము లాంధ్రభాషయందు లేనికొఱతను తొలగింపబూని సంస్కృతాంగ్లకవి విరచితనాటకరాజముల నెక్కిటిని నాంధ్రీకృతములు గావింప దొరకొనిరి. అందు ప్రప్రథమమున మహామహోపాధ్యాయ శ్రీమాన్ పరవస్తు రంగాచార్యులయ్యవార్లంగారు కాళిదాసకృతాభిజ్ఞానశాకుంతలమును కృష్ణమిశ్రవిరచిత ప్రబోధచంద్రోదయ వేదాంతనాటకమును నాంధ్రీకరణ మొనర్చిరి.

పిమ్మట రాజమహేంద్రవరనగరమువారి కళాశాలయందు ప్రధానాంధ్రపండితులును, అభినయ శిక్షణాభిజ్ఞులును, రావుబహద్దూరు బిరుదాంకితులును, నగు బ్రహ్మశ్రీ కందుకూరి వీరేశలింగం పంతులువారు కాళిదాసకృత నాటక త్రయము నభిజ్ఞానశాకుంతలము, విక్రమోర్వశీయము, మాళవికాగ్నిమిత్రీయమనునవి, శ్రీహర్షవిరచిత రత్నావళి నాటికను, కృష్ణమిశ్ర కృత ప్రబోధచంద్రోదయమును గీర్వాణ నాటకముల నాంధ్రీకరించి యాంధ్రమున నాటకములు లేవను కొఱతను దీర్చియుండిరి. అంతియే గాక తెలుగుభాషయందు స్వతంత్ర నాటకముల హరిశ్చంద్ర నాటకము, దక్షిణగోగ్రహణము లను నాంధ్ర స్వతంత్ర నాటకములను గూడ రచియించి మార్గదర్శకు లైరి. మరియు షేక్స్పియరు కృత "Merchant ot Venice" నాటకమును మరియు [illegible] షేక్సుపియరు కవికృత నాటకములకొన్నిటిని, కొన్ని ప్రహసనములను, మరికొన్ని [illegible] సంస్కృతేతర [illegible] నాటకములను నాంగ్లేయభాషనుండి భాషాంతరీకరణము గావించియు ననుకరించియు నాంధ్రసరస్వతి నలంకరించి యుండిరి. కొంత వింతయం దాంధ్రసారస్వతమున స్వతంత్రనాటకములను వందలను రచించి యితర కవులకు మార్గదర్శకులై శ్రీ పంతులుగారే ప్రఖ్యాతులైరని చెప్పవచ్చును. పిమ్మట వడ్డాది సుబ్బారాయకవీంద్రులును నారికేళవ్యాకరణములో సుకర్ల అప తరావుగారు, మున్నగువారలు కొన్ని సంస్కృత రూపకముల నాంధ్రీకరణములను కొన్ని స్వతంత్రాంధ్ర నాటకములను వ్రాసి భాషాసేవ జేసికృతకృత్యులైరి. ఇంకను రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు, బళ్ళారి, మున్నగు పురవరంబుల ధార్వాడ నాటకసమాజమువారు ప్రదర్శించిన నాటకముల గాంచి యుండినందున వాని ననుకరణముగ తెరలు, రంగములు, వస్త్రాలంకారాది రంగాలంకరణములు సేకరించి గీర్వాణభాషనుండి యాంధ్రీకృతములగు నాటకరాజముల ప్రదర్శింప మొదలిడ వారిని ప్రోత్సహించుచు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనృసింహం గారు, కోలాచలం శ్రీనివాసరావుగారు, ధర్మవరపు కృష్ణమాచార్యులు గారు మున్నగు కవివరులు రంగప్రయోగార్హము లగు నాటకముల పెక్కులుగ రచించి నాటకసంఘములకు వానియందంత పరిని గల్పించి నటకులయొక్కయు ప్రేక్షకులయొక్కయు పాఠకులయొక్కయు స్తుతివందనాదుల నందగిరి. ఇటీవల తిరుపతి వెంకటేశ్వర పండిత కవిద్వయమును, పానుగంటి లక్ష్మీనృసింహారావుపంతులువారు మొదలగువారు మఱికొన్ని నూతనాంధ్రనాటక సముదయముతో నాంధ్రభారతి కుపహారము నొసంగిరి. మరియు

గీర్వాణ మహాకవికృతము లగు గీర్వాణమహానాటకములలో ప్రసిద్ధములగు వానినన్నిటిని వివిధాంధ్రకవు లాంధ్రమునకు బరివర్తనము గావించి యుండిరి. ఇట్లు నాటకరచన మించుకించుక ప్రబలి వ్యాపించిన కొలదిని ఆంధ్రరాష్ట్రమందలి నగరములయందే గాక పట్టణ మహాగ్రామ గ్రామాదులయందు గూడ నాటకసమాజములు, సభలు, లెక్కకుమీరి ప్రబలసాగినవి. అందు మనోహరనాటకప్రదర్శనములు గావింపబడుచుండెను. నాటకసంఘములు లెక్కకుమీరి వృద్ధియగుచున్నకొలది నాటకసంఖ్యగూడ వృద్ధికావలసిన యగత్యము కలుగ నారంభించినది. దానితోపాటు నాటకకర్తల సంఖ్యయు పెరుగసాగినది. మొదటి యాంధ్రనాటకరచేతలు గీర్వాణ నాటక లక్షణవిధి నియమాదుల పాటించుచు, సౌకర్యము కొర కాంగ్లేయనాటకములందలి రంగములు మున్నగువాని నించుక యనుకరణమాత్రముగ గ్రహించి, వృత్తి, రస, భావౌచిత్యాదులకు భంగము గాకుండ నియమబద్ధులై తమ నాటకములను రచించిరి. నాటకాంతేన సాహిత్యమ్మని గీర్వాణలోకోక్తి కూడగలదు. ఇప్పటి నాటకకర్తలలో పెక్కురట్టి నియమాదులకు బద్ధులుగాక "నిరంకుశాః కవయః" యను ప్రమాణమును గొని తా మాంగ్లఘోషశాలలో నేర్చుకొనిన ఛందోనియమాదులే సంపూర్ణశాస్త్రజ్ఞానమని మదించి కవిత్వగంధముతోడనే నాటకరచనకు బూని యపరిమితసంఖ్యాక రంగయుక్తాంక పంచకముతో నొక్కపాత్ర కొక వచనము, వచనమున కొక పద్యము, పద్యమున కొక పాటయును రచించి నాటకగ్రంథపూర్తి గావించుచున్నారు. వారికి నియమములతో బనిలేదు. ఔచిత్య మనవసరము. భావము లభావములే. రసములు నీరసములు. పాకము స్వయంపాకము. వారు నిదానించునదేమి? తాము రచించిన పద్యములు యతిప్రాసయుక్తములుగనున్నవా? లేవా? తాముగ్గడించిన గీతములు తామనుకరించిన ఫారసీ మట్టువలెనున్నదా? లయ సరిపడియున్నదా? యను విషయములు మాత్రమే. తమ నాటకముల సంపూర్ణరచనాపమున్నతముల కేవలము వారి యభిప్రాయము. అట్టి నాటకముల ప్రదర్శించు నటవరులు తాము పాడెడు పాటలయందు రాగతాళములు సరిపడుచున్నవా? తాళము ననుసరించి యడుగులు పడి నృత్యము రమ్యముగనున్నదా? మున్నగు విషయములయందే మనంబులు నిల్పుకొని యుండుటచే తాము చెప్పిన మాటలయొక్కయు, చదివిన పద్యములయొక్కయు, పాడినపాటలయొక్కయు భావములను అంగనేత్రాదులచే ప్రకాశింపజేసి రసోత్పాదన గావించి సహృదయ హృదయ రంజకము చేయుచున్నామా? పాత్రోచితరీతి నాపుచుంటిమా? గీతములయందలి మాటలు ప్రేక్షకులకు నిస్పష్టముగ దెలియునట్లుచ్చరించుచుంటిమా? భావముల చక్కగ ప్రకటించితిమా? మొదలగువానిని యోచించుట కవకాశమే యుండదు. గానము పాటలను పాడుటయే ప్రయోగదక్షతకు పరమావధి యని తెంపుకొనవలసి వచ్చెను. మొదటి నాటకకర్తలు తమ నాటకవృత్తముల, ప్రఖ్యాత పురాణాదిగ్రంథములయందలి గాథలనే గొనుచుండిరి. అంతకంతకు నాటకసంఖ్యయు, రచేతల సంఖ్యయు పెరిగినకొలది యసభ్యములును దుర్నీతిదాయకములు నగు కథల నెచ్చటినుండియో గ్రహించి తుద కెట్టిదో నీతి లేలునను నాశయముతో నాదినుండి తుదివరకు నీతిబాహ్యమును నసభ్యము నగు వృత్తముతో పూర్తిచేయబడిన నాటకములుగూడ కొన్ని గలవు. ఇప్పుడాంధ్రదేశమున బయలు వెడలిన నాటకములలో కొన్ని ప్రఖ్యాతపురాణ కథలనుండి గ్రహింపబడిన వృత్తములుగలవి. కొన్ని సాంఘికాచార వ్యవహారబోధకములు. మరికొన్ని చరిత్రమునుండి గ్రహింపబడిన యితివృత్తములతో గూడిన రసపుత్ర విజయాది నాటకములు గలవు. యింక కొన్ని పాశ్చాత్యగాథలతో గూడిన నాటకము లున్నవి. పురాణములనుండియో, చరిత్రములనుండియో మరియెచటనుండియో యేకథ నయిన గ్రహింపవచ్చును. గ్రహింపబడిన గాథను జనసామాన్యమునకు సాంఘిక రాజకీయాది వ్యవహారోద్బోధకములుగను, సన్నీతిదాయకములుగను, సభ్యములుగను, మనోహరములుగను సందర్భానుకూల వర్ణనాదిభాగము గావించి రసపోషకముగను, పాత్రోచితముగను సంభాషణాదికమును పెంచి గద్యపద్యాత్మక నాటకముగ రచించి ప్రదర్శించినచో ప్రేక్షకజనహృద్యముగ నుండును. నీతిబోధకమై విలసిల్లును.

[illegible]

ఆంధ్ర శబ్ద చింతామణి

[చిలుకూరి నారాయణరావుగారు యమ్. ఎ. యల్. టి.]

(గతసంచికానుబంధము)

(2) ఆంధ్రశబ్దచింతామణి యొక్క భారతప్రయోగములనే శాసించుచున్నదని యేల చెప్పవలెను? ఆ కాలమునందు చింతామణి సూత్రములకనుగుణముగు ప్రయోగము లితరము లుండఁగూడదా! భారతమందు ప్రయుక్తములు గాని యితరరూపములనే చింతామణి యనుశాసించుచున్నదని యేల చెప్పఁగూడదు. దీనికి సమాధానము: "పిరశాక్షా సేవోషాదిక శబ్దా ప్రవ్యాహారస్తు శబ్దాః। ఇహాతు ప్రవ్యాహార్యం నచేత్కృతి సుప్రసిద్ధ మేవపదమ్" అను సూత్రము ప్రకారమాంధ్రభాషయందు సుప్రసిద్ధములగు రూపములనే వ్యవహరింపవలయునని నియమమును వైయాకరణులు చేసియేయున్నారు. భారతమునందలి ప్రయోగములు సుప్రసిద్ధము కావనుట సాహసము. అట్టి ప్రయోగములకు విరుద్ధములగు నవాకాలపు మవియే గ్రంథములందలివైనను మాపకుండ నీయాక్షేపణ చేయరాదు. ఇట్లుగాక సుప్రసిద్ధములగు భారతప్రయోగములను వదలివేసి యితర ప్రయోగములకే చింతామణి సూత్రములు వర్తించుచున్నవని చెప్పుట వాద దౌర్బల్యమును సూచించును. ఒకవేళ మఱియొకరీతి ప్రయోగము లున్నచో, వానినిగూడ వ్యాకరణమునందు నిరూపించినచో మొదట సుప్రసిద్ధరూపమును శాసించి, పిదప తక్కిన రూపములనుగూడ 'వేదిత్' 'అన్యే' అను పదములతో నిరూపించుట చింతామణియందేగాక యితర వ్యాకరణములయందునుగల మర్యాద. కావున సాధారణరూపములకే చింతామణియందు సూత్రము లున్నవని చెప్పుచు, తద్విలక్షణములను సుప్రసిద్ధములనగు వానికి సూత్రములు లేవని చెప్పుట సరికాదు.

(3) నన్నయ నోలుత కొన్ని సూత్రములను గల్పించి యుండకూడదా? కాను కాను తరువాతివారు క్రొత్తరూపముల కనుగుణముగఁ గొన్ని సూత్రములఁ గల్పించి చింతామణియందు చేర్చి యుండఁగూడదా? 'వికటకవులుకొన్ని వింకలు కల్పించి కవి జనాశ్రయమునఁ గలిపినారు' అనియు భీమఁ జెప్పెఁగి యట్టి ప్రయోగముల నేల చేయుననియు నప్పకవ్యాదులు చెప్పలేదా? అట్లే యాంధ్రశబ్దచింతామణియందుఁ గూడ వింత సూత్రములనేల చేర్చి యుండఁగూడదు? భారతప్రయోగములకు విరుద్ధములగు సూత్రము లన్నియు తరువాతివారు చేర్చినవైయుండవచ్చును.

దీనికి సమాధానము: అవును, తరువాతివారు కొన్ని సూత్రములఁగల్పించి చేర్చవచ్చును. కాని ప్రక్షిప్తములని చెప్పువాని నన్నిఁటిని మనము తీసివేయుదము. ప్రాతప్రతులయందొకదానితోనొకటి సందర్భపడని వానిని, కొన్నిప్రతులలో మాత్రమే కాన్పించు నెక్కువపాఠములను గూడ వదలివేయుదము. ఇఁక నన్నిప్రతులకును సామాన్యములగు పాఠములైనను నాంధ్రశబ్దచింతామణిలోని వని యొప్పుకొనవలయును గదా. మే మొప్పుకొనము. విరుద్ధములగు సూత్రముల నన్నిఁటిని తీసివేయవలసినదే, యని యందురేమో. విరుద్ధసూత్రములని నేనెంచఁజూపు వాని సంఖ్య కొంచెముకాదు. చింతామణియం దార్యావృత్తముకే యసలు కొంచెము. అవి యప్పకవి ప్రకారము 82: అహోబలపండితుని ప్రకారము 89; వీనిలో రెండింటికిని సామాన్యములు చాల కొంచెముగ యుండును. అప్పకవి 82ఆర్యలని చెప్పినను 48 ఆర్యలను మాత్రమే యిచ్చియున్నాఁడు. వీనిలో:—

"ఏతాస్సంజ్ఞాస్వర్వ్యాజ్ఞాత్వా పశ్చాత్ప్రవర్తయే త్సత
బాలేందుపరిధిశృంగావర్తకశకగ్రంథిదాత్రపరశుసమాః
అద్యాక్షధరతుల్యా ప్రద్ధీర్ఘాధ్వా నన్నిభాకస్యా
దరకార్ధపుల్లదళాంకుశపన్నగసన్నిభాః క్రమాత్సురుపాః

స్తంభవిశేఖాద్యైస్త్వ స్త్వేవవర్గద్వితీయగర్ణాద్యాః
కీరతరిహస్తిమస్తకమ స్తితువాసనవిశర్ధిసీరసమాః

అంత స్థాశ్చోష్మాశ్చోదంత్యవజౌ గురుగవౌచబిందుయుతౌ” అను లిపిని దెలుపు మూడు శ్లోకములును,

వికృతిపదాద్ప్రథమా స్తత్తృతీయాను నాసికాన స్తః
అయుగవుగాదేశౌ స్తః క్రమేణ సర్వత్ర వకరమయోర్వా
వాస్యాత్క్వచిద్వకారో నాదిగతస్యాద్యవర్గసరళస్య
క్వచిదపిన స్తచదోతోదంతోష్ఠభవస్యః కృతిశబ్దాదౌ”

అను రెండు శ్లోకములును,

గ్రాహ్యాః పురో ప్రస్తరగిరి యద్రేఫవ్యకచటతపానిందర్యాః
స్వస్వచరణేషుపూర్వాః ప్రాసస్స్యేష్వైకమేవస్యాత్
వృత్తంజాతిశ్చేతిద్వివిధం పద్యం గణౌ చ గణాద్యైః
సంబధంవృత్తం స్యాద్గుప్తగణమాత్రాభిరన్వితా జాతిః
శాస్త్రారవిశమాత్రాంలఘుద్విమాత్రే గురోదితిపదస్తి
గాలౌగగలలసంజ్ఞౌ హగణో లఘుగురూలగో వగణః
గత్రితయం లత్రితయం మనసంజ్ఞావాద్యమధ్యమాంత్యౌ గౌ
గురవస్యేస్యజసగణౌ లఘవో యదియరతసంజ్ఞికాః క్రమతః
మిత్రౌ నగవావింద్రావలనగసలభరతాశ్చంద్రాములగః
దలరగతలతగనవనహభలభగసలలనలలవగగసవసహౌ
మగణస్సంయుక్తాద్యః పూర్ణానుస్వారపూర్వవర్ణశ్చ
ఏతే గురవశ్చైషాస్సర్వేలఘ్వ్యాక్షరాఇతి జ్ఞేయాః

అను ఛందస్సంబంధములగు సాతుశ్లోకములును

ధాతుపదసమ్భవానాం విశేషణానాముత స్వధాను...
వికృతిపదేలాటోరప్యవధారే శ్చాపిశశ్చలుగ్వాస్యాత్
పదమధ్యసరలతానాముతశ్చపూర్వప్రయోగసిద్ధానాం
లోపోవాస్యాత్తేషామితశ్చశిద్విత్రిక్రమమతేన
కవిభల్లటైః క్రియానాం నామ్నాముల్లోపఇవ్యతే హ్యాము
ప్రథమైకవచనమాత్రే విక్రతౌ నాస్తాదయోపి కథ్యన్తే

అను మూడు శ్లోకములును, మొత్తము 14 శ్లోకము లొక్క యప్పకవి పుస్తకమునందే యున్నవి. తిరిగి తీసివేసిన యుడల నింక 68 ఆర్యలు మిగులును. ఇదిగాక:

“ అహోఽనలిర్ద్వితీయో వర్ణః ప్రాసోతపాదపాదేషు”
“ అపిశబ్దేతో లుగ్వాస్యాదిచ్ఛనిధ క్వాస్తిమస్యజేరలిః”
“ శబ్దాత్తచ్ఛబ్దాతో లుగ్దారాస్థితఉదపిరేఫస్యాత్”
“ ఫోరమ్భతశబ్దార్థే పోశ్చతదాద్యక్షవాచకేషూతః”
“ ప్రథమాత్రథ క్తిక మాన్నుక్ పూర్ణోవపతి క్రియార్థేషు”
“ తస్యాదమాసేప్రయుపూనమ్మాతో హాల్యధర్మనాన్వాక్య మతాత్”

" అగ్న్యాసప్రకృతి పదాత్పరతిస్సరశేషిగేచనస్యాత్ "
" హేమో క్తేః పరుషాణాం గసడదవాస్యుః పదాద్వంద్వే "

అను నెనిమిదిశ్లోకార్ధభాగములకును దక్కిన ప్రతుల పాఠములకును భేదము లుండుటచేత మఱి నాల్గు శ్లోకము లైనను తీసివేయవలయును; గనుక మిగిలినవి 61 ఆర్యలు మాత్రమే అన్నిప్రతులకును సామాన్యములుగా నుండుట సంభవించును. ఇదిగాక యప్పకవి సంధిపరిచ్ఛేదములతో నాపివేసినాడు. ఆతని పూర్ణప్రతిలభ్యమయినచో నింక నెన్ని భేదములు దొరకునో తెలియదు. ఆతని ప్రకారము సంధిపరిచ్ఛేద మంతము గనుకనే 49 సూత్రము లయిపోవును గదా. గనుక యతని ప్రతిలో దక్కిన యజంత హలంత క్రియాపరిచ్ఛేదములు మూఁడింటిలోను 33 శ్లోకములు మాత్రమే మిగిలి యున్నవని తెలియఁగలదు. వ్యాకరణమున నజంతహలంత క్రియాపరిచ్ఛేదములే ముఖ్యములైనవి. సంజ్ఞాసంధిపరిచ్ఛేదములకు 49 శ్లోకములలోను దక్కిన ముఖ్యములగు వానిని సగటున పరిచ్ఛేదమునకు 11 శ్లోకముల చొప్పున మూఁడు పరిచ్ఛేదములలోను నన్నయ వ్యాకరణమును ముగించెనని చెప్పుటకు వీలులేదు. పోనీ యట్లే యనుకొందము. ఈ 33 శ్లోకములయందును అజంతపరిచ్ఛేదములో చాలవఱకు భారత ప్రయోగములకు విరుద్ధముగా నుండుటచేత సుమారైదు శ్లోకములైనను చింతామణినుండి తొలఁగింపవలయును. ఈరీతిగా చేయుచుఁ బోయినయెడల నన్నయ చింతామణియందలి యతిస్వల్పసంఖ్యాకములగు శ్లోకములచే వ్రాసియుండునని తేలును. ఇది యంతయు నసమంజసముగాఁ గాన్పించుచున్నది. 'విపులశబ్దశాసన' బిరుదమును తగిలించుకొని భారతాంధ్రీకరణమున సహాయముచేసి, రాజాస్థానమున ముఖ్యపీఠము నలంకరించి యుండిన నన్నయభట్టిన్ని కొంచెము సూత్రములను, విశేషభాషాపరిచితి యక్కఱలేని వానిని మాత్రమే రచింపఁగా నితరు లెవ్వరో తరువాతివారు వానికి మఱికొన్ని చేర్చిరని చెప్పుట యుక్తియుక్తముగా లేదు.

ఇఁక ప్రస్తుతపు చింతామణి యందలి సూత్రములకును భారతప్రయోగములకును వైరుధ్యములని నాకుఁ దోచిన వానిని క్రింద పొందుపఱచుచున్నాను. చింతామణి శ్లోకములు నిర్ణయించుటయందు:

1. 1862వ సంవత్సరమున తొలుత ముద్రింపఁబడిన ప్రతి 2. వావిళ్లవారిచే ముద్రింపఁబడినప్రతి. 3 ఆనపర్తిలో మ॥ రా॥ రా॥ నుంషె నరసింహాలు పంతులు గారియొద్ద నున్న తాటియాకుల ప్రతి. 4. నాయొద్దనున్న తాళపత్రగ్రంథము. 5,6. పిఠాపురము పరిశోధకమండలి గ్రంథాలయమందలి తాటియాకుల ప్రతులు రెండు. 7. గౌతమీగ్రంథాలయమందలి తాళపత్రగ్రంథము 8,9 ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమందలి రెండుప్రతులు. 10. అప్పకవి పుస్తకములోని పాఠములు. 11. అహోబలపండితీయములోని పాఠములు, వీని నన్నిఁటిని నుపయోగించితిని. 12. మ॥ రా॥ రా॥ పల్లావి సూర్యనారాయణశాస్త్రులుగారు రసంతపుఁబ్రాంతములందు సంపాదించినట్టియు పీఠికతోఁ గూడినట్టియు, శాస్త్రులు గారి పరిషత్పత్త్రికలో నీయుపన్యాసము వ్రాయుట కాధారమైనట్టియు ప్రతి నాకు లభింపలేదు. శాస్త్రులు గారి నడుగగా రామయ్యపంతులుగారి కిచ్చితి మనిరి. పరిషద్గ్రంథాలయమున నడుగగా శాస్త్రులవారి యొద్దనే యున్నదనిరి. రామయ్యపంతులవారి నడుగగా గ్రంథాలయమునందే యుండవలెననిరి. ఎట్లయినను నాకు దొరకలేదు. కాని సూర్యనారాయణశాస్త్రులుగారు మాగ్రంథమును 1862 సం॥ రపుప్రతితో సరిచూచితిమనియు రెండింటికిని శ్లోకములలో భేదములు లేవనియు, వ్యాఖ్యానము విపులముగా నున్నదనియు తెలిపిరి. అందుచేత వారి పాఠ్యముపై దీనిని గూడ చూచినట్లే భావించుచున్నాను. వీని యన్నిఁటియందలి పాఠభేదముల నుదాహరించుచు నీవ్యాసమున కనుబంధముగా చింతామణి సూత్రములఁ బొందుపఱచుచున్నాను. ఇక్కింద

జూపఁబడిన యుపవాదము లన్నియుఁ ద్రైవకుల కన్నిటికి సామాన్యములు గానున్న సూత్రములకే యని గ్రహించునది.

1. "త్రిష్వర్థ్యశేషషష్ఠీసుస్కార్మప్రవచనీయజవిభక్తీః కించిత్ప్రశంసవాద్ఘటి సంతాపనుదాశదాకి మేవాంఛ్యక్త్వాకీలయోష్టిమాద్యావభీసిభధిక వాద్రుతో నయోపాం స్యాత్" ఈసూత్రమునందలి శేషషష్ఠి యను 'యొక్క' ప్రత్యయము భారతమున గాన రాదు. కావున దీని నీసూత్రమునుండి తొలఁగింప వలయును.

2. "తద్వత్తదాదిబహ్వ" అనఁగా అది, అవి, ఇది, ఇవి, ఏది, ఏవి మొదలగు తదాదులపై నచ్చు పరమైనచో సంధి వికల్పముగా నగునని యీసూత్రమున కర్థము. కాని భారతప్రయోగములఁ జూడఁగా సంధి వేఱుగనే కలుగదని తేలుచున్నది.

అది: ఇది స్త్రీ నపుంసక బోధకముగా భారతమున 310సార్లు వచ్చినది. అందు 179సార్లు దాని తరువాత హల్లువచ్చినది. 131సార్లు అచ్చుపరమై యున్నది. అచ్చుపరమైనవానిలో 128చోట్ల సంధి రాక యడాగమమే కలిగినది. సంధి మూఁడుచోట్లనే అయినది. అవి యెట్లనిన:-

1. వ. "లోకహితుండనయిన నాకు శాపం బిచ్చి లోకంబులకెల్లఁ గీడు సేసితి దదెట్లనిన—"

ఆది i. 189. దీనికి గౌతమీగ్రంథాలయమందలి మూఁడు తాళపత్రగ్రంథములలోని పాఠము, "సేసి తెట్టనిన" అని

2. ఆ.వె. "సకలజీవరాశి సుకృతోదయప్రాప్త
ఫలమెఱిఁగి నడపుచున్నయట్టి ధర్ముఁ
డొండుగర్భదయోనియందు మాండవ్యుచే,
శప్తుఁడై యదేల సంభవించె"

ఆది iv. 259

దీనికి గౌతమీగ్రంథాలయమునందలి తాళపత్ర గ్రంథముల పాఠములు:-
చతుర్థపాదము:- "శప్తుఁ డయ్యెనేల సన్మునీంద్ర" "శప్తుఁడగుచు నేల సంభవించె" అని

3. వ. "వింధ్యంబు నగస్త్యుండు మగిడివచ్చు పర్యంతంబు పెరుఁగ నోడి యున్నదని" అర iii 83

గౌతమీ గ్రంథాలయప్రతులు రెంటింటియందును "యున్నది యని" యనుపాఠము. కనుక 'అది' యను సర్వనామముపై నన్నిచోట్లను నచ్చు పరమగు నపుడు సంధిలేదని తెలియుచున్నది.

అన్యది: ఇది రెండుసార్లు వచ్చినది. ఒకసారి హల్లుపరముగానున్నది. రెండవసారి యచ్చుపరముగా నున్నను సంధిలేదు.

అవి: ఇది 44సార్లువచ్చినది. అందు 31సార్లు హల్లుపరముగానున్నది. అచ్చుపరమైన 13చోట్లను సంధిలేదు.

X అద్ది, అవ్వి, అయ్యవి, ఇవి భారతమున గానరావు.

ఇది: స్త్రీ నపుంసక బోధకము గానిది 263 సార్లువచ్చినది. హల్లుపరముగా 190సార్లు. అచ్చుపరముగా 73సార్లు. ఎచ్చటను సంధిలేదు.

ఇయ్యది: ఒకసారివచ్చినది. అచ్చుపరమైనను సంధిలేదు.

ఇవి: మొత్తము 22సార్లు. హల్లుపరముగా 12సార్లు. అచ్చుపరమైన 10చోట్లను సంధిలేదు.

X ఇద్ది, ఇవ్వి, ఇయ్యవి, వీనికి ప్రయోగములులేవు.

ఏది: మొత్తము 37సార్లు. హల్లుపరముగా 13సార్లు. అచ్చుపరముగా 24సార్లు. ఎచ్చటను సంధిలేదు.

ఎయ్యది: మొత్తము 10సార్లు. హల్లుపరముగా 8సార్లు. అచ్చుపరముగా 2సార్లు. రెండింటం సంధిలేదు.

ఏవది; మొత్తము రెండుసార్లును నచ్చుపరముగా నున్నను సంధిలేదు.

ఎవ్వి: మొత్తము రెండుసార్లును అచ్చుపరమైనను సంధిలేదు.

X ఏది, ఏవి, ఎయ్యవి, ఏవవి, అనువానికి ప్రయోగములు లేవు.

పైయుదాహరణములఁబట్టి వైకల్పికముగ విధించుచున్న యీసూత్రమును చింతామణినుండి తొలఁగింపవలయును.

వ. ప్రాయస్థ సార్కిక మౌలిక స్వీకృ:—

కిమాదులయందు త్వార కచ్చు పరంబగునప్పుడు సంధి బహుళమని యీనారాయము వచ్చును. భారతమున 'ఏమి' శబ్దము 145 సార్లు వచ్చినది. అందు 114 సార్లు దానిపై హల్లు వచ్చినది. అచ్చుపరముగా నున్న 31 చోట్లను 28 చోట్ల సంధిలేదు. 3 చోట్లమాత్రము సంధి కానవచ్చుచున్నది. ప్రత్యంతరములలో నేను పాఠములు సంధిలేకుండఁగనే కానవచ్చుచున్నవి.

(1) వసంత తిలకము.

"ఈ బాలు నిత్తినని యింటికిఁ జన్న నన్నున్
నా బంధులందఱు మనంబున నేమనారొ
స్త్రీ బాలు సూర్యనిభు నిట్టులడించి పోవం
గా బుద్ధిపుట్టునని కన్య మనంబులోనన్"
ఆది V. 29.

గౌతమీగ్రంథాలయ తాళపత్ర ప్రతుల పాఠము: "ఏమి వారొ" అని ఇచ్చట "ఏమి" కిపరముగా హల్లునచ్చుటచే నిర్వాహకము.

(2) క. "అమిషము సింహములచే
గోమాయువు గొన్నయట్లు కువలయరాజ్య
శ్రీ మనచేఁగొని కౌరవ్యుఁ
డేమని తలఁచునొకో బుద్ధిహీనులు దానన్"
ఆర i. 338.

దీనికి శ్రీవావిళ్ల వేంకటకృష్ణమూర్తిశాస్త్రి అండు సన్సు వారిచే 1901 సం॥రమున ప్రచురితమై, వీరేశలింగము, వస్సయ్య శాస్త్రులవారిచే తనరుమారఁబడిన ప్రతిలోపాఠము: "ఏమిదలఁచునొకో బుద్ధిహీనులు దానన్" ఇచ్చటను హల్లుపరముగా నుండుటచే నిర్వాహకము.

(3) వ. "ఇట్లు ద్రోణుడు పని యేమని ముకుళిత హస్తుండయి తనముందఱున్న కొడుకుఁ గౌఁగిలించుకొని ధీయుండు వాని కిట్లనియె" ఆర iii 805

దీనికి గౌతమీగ్రంథాలయమందలి ప్రతుల యందు 'పనియేమి యని" అని సంధిలేకుండఁగనే పాఠము.

'మఱి' యనుదానినిగూడ కిమాదులలో జేర్చుటచే దాని కచ్చుపరమగునప్పుడును సంధిలేదు. ఇది మొత్తము 133 సార్లు వచ్చినది. అందు 95 సార్లు హల్లుపరముగనున్నది. 38 సార్లు అచ్చుపరమైనను సంధిలేదు.

గనుక ఈసూత్రమునుగూడ చింతామణికన్నయ రచించెనన్నచో దానినుండి తొలఁగింపవలయును. (సశేషము)

స మం త పం చ క ము

[శ్రీమదాంధ్ర వ్యాసభారత నవనీతము కీ. శే. ఆకుంటి వ్యాసమూర్తిశాస్త్రిగారు]

సీ. పలికెలితి సూతజ! సమంత పంచకంబ
టంచు నిదియంతయును వినవయ్యెఁ గోర్కి
యున మునులు రోమహర్షణి సాత్మజుండు
నృత్తులార! వినుండని విశదపఱిచె॥ ౨౩

శ్రీఘర్జాగోవరించి తర్పణమునం బిత్రా
దుల సొమ్మెచ్చి వా
రేతత్కార్యము మానుకోయనుచుఁగా సీ
మస్తుకొఁ దీర్థముల్. ౨౪

ఉ. త్రేతాంతంబున భార్గవుండు ప్రతి ఘో
ర్జేకంబున నృపాళ సం
ఘాతంబుం జెగటార్చి యేమినుడుగ్వల్లా
వించి యా వెస్తుటం

చ. ఎఱుఁగక మేను గివ్వ్యనర
తీరుల జేఁ బారిగొన్న పాతకం
బఱుతవనజ్ఞాబు శ్రీక ముఖు
లావర మిచ్చిచి తల్చ్యోంతిమే

పల్కఁగు సమంతపంచకము
భారతసంగరమందె సెల్లెరూ
పట్టి, రిపుల్ తొమ్మిది మ్బలము
లక్షపదాతిమ్ముగైనయాహిని నల్. ౨౯

(అక్షౌహిణి)

సీ. పలికి అక్షౌహిణి కెలుపు ముమ్మారు ముమ్మూడువే
వేలంపాతుముడీధిము లిరు
(21, 870)
పదియొక, వేలెనిమిదినూర్లడెబ్బదియారువముఁన్ని
యే హయములు లాలు
(65610)
జేను వేలూ మూర్దు లేరైదు కాల్బరి సైన్యము
శతసహస్రమ్ము వేలు
తగమూల్గు శతముల తగము నేఁ బదియని
జనమే జయుఁడు సర్పసత్రమేల

ఆ. వె. చేయుఁదొడఁగె నరిపఁ జెప్పె నాభూపతి

—(సరమ జనమేజయుని శపించుట)—

దీర్ఘ సత్రమునను దేవశుని సు
తుండు తిరుగ శేనితోఁ బుట్టువులు గొట్టి
రది యెఱింగి సరమ యనుగు దెంచి. ౩౧

క. నీ తమ్ములు ప్రహరించిరి
నాతనుజావ దోషఁగాననరనాయక నీఁ
కేతెంచు సాక్ష్యపంబ
జ్ఞాత నిమిత్తం బటంచు శాపం బిచ్చెన్. ౩౨

ఉ. ఇచ్చి యపృశ్యమైన జనమే జయుఁ
డచ్చెరువంద శాంతికం
బచ్చుపడంగఁ జేసి వసునాధర
తగ్గ్రణి సత్రిమండఁగా
వచ్చెను వేద సంజ్ఞముని పర్యాప్త శిష్యుఁ
డుదంకుఁ డుల్లస
త్సచ్చరితుండు తక్షక కృత క్రియ సం
భృత కోప కన్యుఁడై. ౩౩

భాషవ్యుత్పత్తి, వృద్ధి

[కొత్తా వెంకటరావుగారు ఎం. ఎ. ఎల్. టి.]

(గతసంచికానుబంధము)

పైజెప్పిన రీతిగ శరీరనిర్మాణములోనే అనేక భేదములతో స్వరములలో మాత్రము కలుగ జేసి పలుకుశక్తి మన కనుగ్రహింపబడెను. ఇదే యితర జంతువులకును మనకును గలముఖ్య భేదము. జంతువులు శబ్దమును కలుగజేయుటయే కాని అపైని స్వరభేదములను కలుగజేయు శక్తిలేనివి. ఆవిశేషశక్తి మన కీయబడెను. స్వరములను కూర్చి మాటలను, మాటలను కూర్చి వాక్యములను రచించి భావప్రకటనను విపులముగా జేయు సామర్థ్యము మానవవిశేషము. స్పష్టమై, విపులమై వివిధార్థయుక్తమైన భావము కలుగ జేసి, కలుగజేసిన దానిని అభ్యసించి, అభ్యసించిన దానిని వాడుకలోనికి తెచ్చు శక్తి మనకు సహజము. దైవనిర్మితము శక్తి కలిగినంతనే సరిపోదు. శక్తి కలిగియుండుట యొకటి. దానిని యుద్రేకించి వాడుకలోనికి తెచ్చుట మరియొకటి. ఈ రెండవపనికి అనేకమైన సంగతు లనుకూలించవలెను. పైజెప్పిన సాదృశ్యమును బాగుగా గమనించిన యెడల మన వాగంగి సముదాయము సహజమైన సాధనము, సహజమైన వీణ యని చెప్పవచ్చును. ఎవరేని బాగుగ అనుకూలమైన స్వరస్థాయి భేదములతో మాటలాడిన యెడల సంగీతము వలెశ్రావ్యమై ఆనందమును కలుగజేయదా? మాటలాడుట పరికెమువంటిదే. కాని

యున్న సహాయశక్తిని యాశ్రయించు విషయమున ఈ సాదృశ్యమును జ్ఞాపకముంచికొనవలెను. పాటను పాడగలశక్తి సహజముగా నుండవచ్చును. అట్లున్న అందరును పాటకులు కాలేరు. పాటయందు రుచి కలుగుటకు ఒకరు పాడుచుండగా వినవలెను. విని దానిని యనుకరించిన కొంత యభ్యాసము. పిమ్మట గురుశిక్షచే కొన్ని కిట్టుబాటులతో శాస్త్రసమ్మతజ్ఞానము. నేర్చిన విద్యను అభ్యసించుటలో ఆనందము. పదేపదే తనలో తానే పాడుకొనుచుండవలెను. ఇట్లు కొంత జరిగిన తరువాత తను నేర్చినదానినింక కొందరికి వినిపించి రంజింపజేయుట. క్రమేపిని సమ్యగ్జ్ఞానము వడసిన వాగ్గేయకారుడగుటకును జీవనోపాధిగా వాడుటకును అవసరము. ఇన్ని క్రమేపిని ఒకటి తరువాత నొకటి సమకూడిన గాని శక్తి విజృంభణము కానేరదు. మాటలాడు శక్తికి కూడ యిట్టులనే అనేకమైన సంగతు లనుకూలింపవలెను. మొట్టమొదటి మానవులయం దెట్టిశక్తి వ్యక్తీకరింపబడెనో, వారు మాటలు యేఆధారమున సృష్టించి నేర్చిరో యేప్రకారము భాషను వృద్ధిపొందించిరో కొంత మాత్రము.

సృష్ట్యాదిని మనుష్యునకు దైవనిర్మాణముచేతనే మాటలాడుటకు కావలసిన సాధనము లమర్చబడి శక్తి యేర్పడియున్నను భాషమాత్రము సిద్ధముగా చేయబడి యుండలేదని యూహింపవలెను. ఈ సాధనములను తగిన యుపయోగములోనికి తెచ్చుకొను భారము మానవునిదే. క్రమేపిని వస్తువుల విషయమై మాటలను కల్పించి ఆమాటలతో భావప్రకటన సలుపుచు భాషను సమకూర్చి నట్లూహింతము. అయినను భాష యెట్లు ప్రారంభించెనో ఎట్లు పెరిగి ఈస్థితికి వచ్చెనో సరిగా తెలుసుకొనుటకు తగినంత ఆధారము మనకు లేదు. కాని సాదృశ్య సహాయమున ఇది యిట్లుండవచ్చునని యూహించుటకు మాత్రము కొంత యవకాశము గలదు. ఒక మనుష్యుని జీవితకాలమునకును మానవజాతి జీవితకాలమునకును కొంత సాదృశ్యము శాస్త్రజ్ఞులచే సూచింపబడినది. మనుష్యుడు ఒక జీవితకాలములో మారుచు యేయే యవస్థల బొందుచుండునో మానవజాతియు తరతరములనాటికి అట్టి యవస్థల బొందుచు మారుచు వచ్చుచుండును. పసిపిల్లని అజ్ఞానావస్థవలె జాతికిని ఆదియందు అనగా మొదటితరముల మనుష్యులందు అజ్ఞానావస్థ కలిగియుండెను. పసిపిల్లడు తనమాతృభాషను ఎన్నిపాట్లు బడి నేర్చునో మొదటిమానవులును భాషను నేర్చుటకు అన్నిపాట్లు బడియుందురు. ఆదిమానవులు భాషావిషయమున పిల్లలవంటి వారే. ఇదివరకే సిద్ధముగా నున్న భాషను నేర్చుటకు పిల్లవాని యత్నము. కొనరు యుపయోగకమైన భాషను సృష్టించి వాడుకలోకి తెచ్చుట ఆదిమానవుల యత్నము. కాని పిల్లలు మాటలు నేర్చుటకు చేయు యత్నములను జాగ్రతగా కనిపెట్టినయెడల భాషోత్పత్తి విషయమై కొన్ని సంగతులు యూహాచేత తెలిసికొనవచ్చును.

పిల్లలు అనుకరణమునందు మిక్కిలి ప్రీతికలవారు. అనగా తము చుట్టునున్నవారు ఏరీతిగా పలికిన తాము నదేరీతిగా పలుకుటకు ప్రయత్నించుదురు. ఇంటిలో పెద్దవారేమన్న పిల్లలును అర్థము తెలియకుండ ఆమాటలనే యందురు. వారిని తిట్టిన తిరిగి వారును అదేరీతిగా తిట్టుదురు. పడుకున్న ఇంటిలో తన తల్లి మొదలగువారిని మిగిలినవారు పేరుపెట్టి పిలిచిన తాము కూడ అదేరీతిని పిలుతురు. తల్లిని అక్కాయని తల్లి సోదరులు పిలచినచో వారును పిలుతురు. తన తల్లి ఆమె యత్తగారిని అత్తా యని పిలచిన తాను కూడ బామ్మను సరిగా దిద్దబడేవరకు అత్తాయనే పిలచును. పేర్లు తెలియని జంతువులను తెలుపవలసి వచ్చినపుడు వాని యరుపుల ననుకరించి తెలుపుదురు. ఆవుకూడ 'అంబా' యనును, పిల్లి 'మియాఁవ్' అనును. ఇటులనే చిన్నపిల్లలలో యనుకరణము మెండు. మొదట వారికి వచ్చుమాటలు వారి కోరికల ననుసరించునవే. అమ్మ, బొమ్మ, అమ్మ మొదలయిన మాటలను, పాప, బొమ్మ మొదలయిన ఆటవస్తువుల పేర్లను నేర్చు

కుని దినచర్యలో వ్యవహరించుచుందురు. ఇది యంతయు మనసాధారణానుభవములోనిదే. ఇంతకన్న ముఖ్యమేమనగా తమకు మాటలాడుటయందు క్రొత్తగ నలవడిన శక్తిని పలుమారు వినియోగపరచుటయందు మిగుల నాసక్తి గలవారు. వచ్చిన మాటలను పదే పదే యుచ్చరించుచు ఆయుచ్చారణ చేయుటలో ఆనందమును పొందుచుందురు. పిల్లలు మాటల నభ్యసించు శిక్షను గ్రహించ కుతూహలులై కొందరు భాషాశాస్త్రజ్ఞులు చిన్నపిల్లల చర్యలను జాగ్రత్తగా కనిపెట్టి తాము చూచినదాని నీరీతిగ ప్రకటించిరి. ఒక శాస్త్రజ్ఞుడు తన చిన్నపిల్ల విషయమై ఈరీతిని వ్రాయుచున్నాడు "వాగంగములను మిగిలిన యంగముల వలెనే క్రమేపిని పెరుగును. మిగిలిన యవయవముల నుపయోగించుటకు ప్రయత్నించు నటులనే చిన్నపిల్లలు వాగంగముల నుపయోగించి మాటలాడుటకు ప్రయత్నింతురు. మూడు నెలల పదిహేను రోజుల పిల్ల గంటలకొలది వెలికిల గాని బోర్లా గాని పరుండి కాలుచేతుల నాడించుచు ఏవో కొన్ని యారవ్రులను కలుగజేయుచుండును. (వీనినే మనలో చిన్నపిల్లల ఊసులని వాడుక గలదు.) ఇందులో అచ్చులే గాని హల్లులు లేవు. చాల నెలలవరకిట్లే జరుగును. క్రమేపిని అచ్చులకు హల్లులు కలపబడి మొదటిఆరవ్రులు కొంత స్పష్టీకరింపబడెను. తుదకు ఈధ్వని పక్షి కిచకిచను బోలి ఒక తడవకు సుమారు పావుగంట నొప్పున రోజుకు పదిసారులు పలుకబడుచుండెను. ఈకిచకిచ శబ్దము చేయుట యందు పిల్లకు చాల ప్రీతి. స్వరములు మొదట హల్లులో అచ్చులో స్పష్టముగా తెలియుట కష్టమయ్యెను. ఆమె పలికిన స్పష్టమైన మొదటిస్వరము ఒక విధమైన 'మ్మ' ఇది అటాలున పెదవులకండా ఒకసారి కలిగినది. ఈ క్రొత్తసంగతి ఆమెకు చాల ఆనందమును కలుగజేసెను. అందుచేత ఆమె దీనినే మరల మరల యుచ్చరించుచుండెను. పిమ్మట 'గ్రావ్' అను కంఠ్యమును పలికెను, తరువాత 'పపపప' వచ్చెను. ఈ స్వరములను తనంతట తానే ఆమె పలికిన తరువాత వానినే ఇతరులు పలుమారు ఆమె ఎదుట యుచ్చరించిన అవి ఆమెకు దృఢముగా పట్టుబడెను (ఈ పనిని తల్లులు దాదులు తమ వినోదము కొరకును పిల్లలకు మాటలు నేర్పుటకును చేయుచుందురు) ఆమెయు వానిని మరల మరల యుచ్చరించుచు ఇతరులను అనుకరించుచుండెను. ఇంతవరకు ఆమెకు పలుకుచున్న మాటల అర్థజ్ఞానము లేదు. కాని ముట్టుప్రక్కలనాడిన రెండుమాటలను కుక్క, గుర్రము మొదలయిన తిర్యగ్జంతువుల వలె గ్రహించుచుండెను. పదకొండవ నెల తరువాత 'అమ్మేది' అనిన తల్లివైపు తిరిగి చూచును. ఇంకొక నెల తరువాత మనుష్యులకు జంతువులకును ముఖ్యభేదమయిన స్పష్టవక్తృత్వము సూచింపబడెను. ఏదేని బొమ్మను గాని రంగుల పటమును గాని చూచిన 'పాప' యని చెప్పును. తరువాత ఆరువారములలో తొమ్మిది మాటలను నేర్చెను. అవి 'పపా' 'తండ్రి' 'మమా' 'తల్లి' 'టేటే' దాది, 'బౌబౌ' కుక్క, 'కోకో' కోడిపిల్ల, 'డాడా' గుర్రము లేక బండి, 'మియావ్' పిల్లి, 'కాకా' కాకి మొదలయినవి. ఈమాటలను ఏదో యొక యర్థముతో వాడుచుండెను. అనగా మాటలకు నిశ్చితార్థము లేదు. ఈమాటలను ఆయావస్తువులకే కాక వాటిని బోలిన ఇతర వస్తువులకు కూడ నుపయోగింపబడెను. పదిహేడవ మాసమునకు అనేక క్రొత్తమాటలు నేర్చుకొనబడినవి. అందుముఖ్యమైనది 'హామ్' అనగా తినుట. ఇది ఆమె స్వంతకల్పితమే. దేనినైనా మ్రింగునప్పుడు కలుగు శబ్దమువంటిది. 'హ' స్వరము క్రమేపిని తగ్గిపోయి 'అమ్' గా మారెను?' ఇదే ప్రకారము మరికొందరు శాస్త్రజ్ఞులు కూడ చిన్నపిల్లలు మాటలాడుటకు చేయు యత్నములను పరిశీలించిరి. అన్ని విషయములలోను కొంచము భేదముతో సాధారణముగా పైని చెప్పిన రీతినే జరుగుచుండును. దీనియంతటినుండి మనము గ్రహింపవలసిన సారాంశములు కొన్ని కలవు.

(1) మొదట స్వరభేదములులేని యరపులతో ప్రారంభము. (జంతుస్థితితో సరిపోవును.)

(2) స్వరభేదములతో చేయుశబ్దము, ఇందలి యానందము.

(3) ఈస్వరములచే ఇతరు లుచ్చరించుటచే దృష్టముగా గ్రహించుట. (ఒకవిధమైన అనుకరణము)

(4) స్పష్ట వక్తృత్వము కొంత మనోజ్ఞానము కలిగినతరువాత వస్తువులను జెప్పుటచే స్వభావము. అనగా ఒకస్వరమునే రెండుమూడు లుచ్చరించుటచే కలిగిన మాటలు. జంతువుల ధ్వనుల యనుకరణముచే కలిగిన మాటలు. ధ్వనుల ననుకరించుటచే కలిగిన క్రియాపదములు. ఈమాటలను ఆయావస్తువులకే కాక వానిపోలిన యితరవస్తువులకు కూడ నుపయోగించుట. మొదటయిన్ని స్వరములచే పైచెప్పిన రీతుల స్వాభావికమైన సంబంధము మున్నను లేకపోయినను కేవలము ముఖ్యమైన వస్తువుల చెప్పుట (సహా = సింత్రి, మమా = మగ్గి)

పైచెప్పినరీతిగ మానవవిజ్ఞానము ఇందలి మానవుని ప్రాకృత్య మంగీకరించినయెడల భాషా వ్యుత్పత్తికి అనగా మొదటిమానవుడు భాషను ప్రారంభించుటను తెలియుటకు కొంత యాధారము కలిగినది.

దీనినిబట్టి చూచినచో భాషావ్యుత్పత్తి కారణము ఏవిధముగ నైననేమి అనుకరణమేగా కనబడును. ఇంకొకవిధము ఒకనుపరికింప దానిని మరల మరల యుచ్చరించి పలుకుట. ఇప్పటి కాలములో భాష చాలవరకు స్థిరముగా చెప్పబడుచున్నది. శబ్దమును దాని యర్థమును కూడ అనుసృతముగా చెప్పుచున్నాము. సిద్ధముగాచేయబడిన భాష యుండుటచే మనకిట్టి యనుకరణమున కవకాశము మున్నది. కాని భాషాశూన్యమైన కాలములోనున్న మొదటి మనుష్యుని కిట్టి యనుకరణమున కవకాశము లేదు. అందుచేత మొదటిమనుష్యుడు తనచుట్టును వేరువిధముల ప్రకాశించుచున్న ప్రకృతినే యనుకరించవలసి వచ్చెను. ఇట్టి యనుకరణమైనను స్వేచ్ఛాప్రవృత్తిని సూచించును. తనకు బాహ్యప్రపంచజ్ఞానము, దానితో సంబంధము తక్కువైనప్పుడు తనయందున్న స్వతంత్రశక్తిచేతనే వ్యవహరించుచుండును. కాని బాహ్యప్రపంచజ్ఞానము, దానితో సంబంధము హెచ్చి భావోద్రేకమై తన స్వతంత్రసాధనమువలన మితి మీరిన భావములు కలిగినప్పుడు ఇతరసాధనములను వాడుకలోనికి తెచ్చి పనిని కొనసాగించును. అట్టి పనికి ఆబాహ్యప్రపంచములోని వస్తువులే సహాయము చేయును. కాన భాష యనునది ప్రారంభించకముందు మానవునియందున్న స్వతంత్రమైన సహజశక్తి యేమియో కొంత మాత్రము.

మనుష్యుడు సాధారణజంతువులకన్న భిన్నుడై తిన్నగా నిలువబడి కాళ్లు చేతులు వేరుచేసి ప్రత్యేక అనేకవిధముల మాట్లాడుశక్తి అలవడినవారు వారిచే మనము వారి భాషాసౌకర్యము కనిపెట్టవలసి యున్నది. ఈ పైచెప్పిన శక్తి లేనప్పుడు అతని మనుష్యుడని భావింపము. మనుష్యుని ముఖ్యచిహ్నమైన మాటలాడుశక్తి ఇంకను అలవడలేదు. చిన్నపిల్లలవలె భావములు కలవు గాని వానిని స్పష్టముగా ప్రకటించుశక్తి చాలదు. తగినసాధన మేర్పడలేదు గాన తన కున్నదానినే యుపయోగ పరచి భావములను ప్రకటించును. చేతులు మొదలయిన యవయవములను కదల్చుటచేతను ముఖచర్య చేతను కలిగిన సంజ్ఞలచే భావములను ప్రకటనచేయుచుండెను. మనము దినచర్యలో జరుపవలసిన భావములను తెలుపుటకు ఈసాధనము కొంతవరకు సరిపోవును. ఆకలి, దాహము, ఆనందము, భయము, దుఃఖము, బాధ, ఆశ్చర్యము, ఒకరిని భయపెట్టుటయు, ఒకదానిని చూపడము మొదలయినవి అన్నియు చేతను సంజ్ఞల రూపకముగా తెలుపబడవచ్చును. ఇప్పటికిని నాగరికతలేని కొన్ని సంఘములలో ఈ సాధనమునే వాడుచున్నారు. సంజ్ఞారూపకమైన భాష మనుష్యునకు స్వాభావికము. మనుష్యుడు

స్పష్టముగా మాటలాడలేని వాటికోజాల యనుస్వతము. జంతుసమాహ్వైదవహాము వాహకచేసిన భావ ప్రకటన సాధనము. ఆయాభావములకనుకూలమైన సంజ్ఞలు తమంతట తామే వచ్చును. ఏసంజ్ఞ యే భావమును తెలుపునో ప్రత్యేకము నేర్చుకొననక్కర లేదు. చిన్నపిల్లలు కొంచమే మాటలు వచ్చుటచేత సంజ్ఞలతో వ్యవహరించుటకూడ కలదు. అన్యభాషా విషయమున కొంచమే మాటలును వాక్యములును తెలియుటచే ఆభాషలో మాటలాడ ప్రయత్నించునపుడు పదపుష్టి లేకపోవుటచే శేషించిన దానిని సంజ్ఞలతో పూర్తిచేయుదుము. ఇప్పుడుకూడ మనము సాధారణముగ మాటలాడునప్పుడు సంజ్ఞలను కూడ జతచేసియే భాషింతుము. ఉత్సాహముతో గాని కోపముతోగాని మాటలాడునప్పుడు మరీ యెక్కువగా చేతుల నాడించి సంజ్ఞలను చేయుదుము. దూరముగ మాటలాడుచున్నవారి సంభాషణను వారి ముఖవికారములచేతను చేసంజ్ఞలచేతను చాలవఱకు మనము గ్రహింపగలము. సంజ్ఞలు ప్రపంచక భాష. ఒక్కొక సంజ్ఞను అన్నిదేశములలోను ఒక్క రీతిగానే గ్రహింతురు. 'అవును' 'కాదు' లకు తల త్రిప్పుట త్రిప్పితో సూచించుట, చేతితో కొట్టబోవుట అంతటను సామాన్యమే. మొదటికాలములో మనుష్యులు ఈసాధనమునే విపులముగ వాడక చేయుచుండెడివారు. ఇప్పటికిని కొన్ని యనాగరికత దేశములలో ఇదియే వాడుకలో నున్నదట. జంతువుల యరుపులకును మనుష్యుని మాటలాడు శక్తికిని మధ్యగా సంజ్ఞారూపకభాష నిలుచును. కాని మనుష్యుడు మాటలాడు శక్తిని గ్రహించి దానిని వృద్ధిపరచి దాని వాడుకయందు నమ్మకము గలిగిన తరువాత మాటలాడుటనే ప్రధాన సాధనముగ తీసుకొని సంజ్ఞారూపకమును ఉపసాధనముగా అవసరమునుబట్టి వాడుక చేయుచుండును. (సశేషము)

మాలిని

[మత్రింటి మందేశ్వరరావుగారు బి. ఏ.]

శా. ఔరా! యెవ్వతె! యీసతీతిలక
మయ్యారే! యొయారంబహో!
స్వైరారామ విహారముల్ సలుపుచున్
సంతోష మేపారఁ, గ
న్నారంజూచెను నన్ను నెట్లొయిఁకను?
మాటాడింప నేమెందునో!
నారీరత్నమ! యేమికావలయునో?
నావల్ల నెఱుకువ్వనా!

చ. కలికి మెఱుంగు చూపుల వికావిక
నవ్వుమఁ దప్పుకున్న నా
వలనని మామకాఁ బలుకు భావము
చూపెదవంతె, కెంపుకాం
తులు దులకింపుమోవిఁ వినరోఁచనె?
నమ్మకపక్షనే! పోని నీ
లలితలసత్ప్రిపాండుర విలాస
ముతే పదివేలు మానినీ!

ఉ. అంచిత పుష్పపల్లవ వనాంతర
కృత్రిమరమ్యవీధికా
సంచరణప్రమోదము విశాల
కపోలయుగంబునైన ఆ
వ్యంచి సితచ్ఛవిప్రకటి నేత్ర
యుగంబున వెల్లిగొల్పఁగా
మించితి వొక్క-కట్టున, ప్రమోద
రసాంబుధి నెంతపుణ్యమో!

మం. అగుపలగమి వర్ణ్యగుణాలవోలె,
సొగసుపచ్చని మేల్మిగుంగులోనుండి
మునుపాపసిడి నెమ్మోముసోయగము;
మోజేయు తగులాని ముద్దుకైకమున

బంగారుగాజుల వ్రజకాంతులను;
బల్ జరీకళకు జవాబుగొంగునను,

సంతోషమునకు పైసంతోషమెవరు
ఆవేశమునకు పైయావేశమెప్పు
భావమ్ములకు పైనభావమ్ములెవ్వి
గగనమ్మునకు పైన గగనమ్ములూగ

పరవశ్యమ్ములోఁ బడిపోయినాను;
నానందమే నేనో, నేనె యానంద
మో తెలియఁగలేక యూగాడుచుంటిఁ
తీపిపై తీపిలో దేలింపుచుండెఁ;

కస్తూరిగంధంబు గలిగింపుచుండె;
దివ్యతేజంబులు దృష్టిలోఁ బొల్చెఁ;
బదివేలవీణలు పాడుచున్నట్లు
గానమ్ములెలకెక్కె ప్రస్ఫుటించె

వింతకంటెను సౌఖ్య మింకేటిలేదు;
మృత్యువా! యింక నామేను నసోకి
అవ్యయానందమం దైక్యము చేసి
కరుణించి, రక్షించి, కాపాడవమ్మ!!

ఇంతసంతోషమం దిగిరిపోయినను
బదివేలజన్మలు బ్రతికియున్నట్లె;
పట్టుతప్పుచునుండెఁ బాంవశ్యమ్ము
బ్రతుకాసకలిగించు, బ్రాణాలతీపి,

ఏమి? యీచిత్రములింతలోమాయె;
ఎచ్చోటనుంటిని? యిందాక నేను;
సత్యమా? స్వప్నమా? పరసాలుచాలుఁ,
చిత్రాలుచేసెనో చిత్రపటంబు!!!

మ. చిరుపుంబట్టు జరీనిగారఁపు గరా
చీచీర మేల్గట్టుతో
స్తవనీయుంబగు దివ్యమూర్తివిటు కా
సారమ్ము తీరమ్మునన్
బుష్పతోటన్ నెలకొల్పి కొంచుఁ గవితా
పూరంబులో మూరుమున్

కినమెత్తించి యిటెంద లెందజేటుబన్ నీ
క్షించి యూడించెదో!

శా. ఈరూపంబునితోచు, మున్నెక్కడు తా
నీక్షించి తత్సుందరా
కారంబున్ దమితేపవిస్ఫు విడువం
గాలేక యాలింగనా
పారానందము నొందుచుండెఁగను
భూపాలుండు సన్నితిన్
సారంబంచుఁ దొలంగఁజేయ పతిఁ
దుఃఖ దూలెన్ విరోగాగ్రికిన్

ఉ. అంకురితస్మితాదర యుతాధర
శోణసితద్యుతిచ్ఛటా
లంకృతవై యతాగ్ధనవలా!
కమనీయవిలోకనప్రభా
సంకలమెల్ల దిక్కులను జల్లెదు
సిగ్గనఁగల్గు నిప్పుడున్
శంక; యుదారా! చిత్రరచనా
కుశలత్వ విశేషసంపదల్

సీ. చిగురుపచ్చనికాంతి చిమ్ముచునుండు నీ
పట్టుజరీచీర బాగుచెడదు
నవ్వుపువ్వుల నెప్త రవ్వుమునుండు నీ
వయనమ్ములందు దైన్యమ్ము నొందదు
మెఱుఁగుతీగెను బోలు మృదుపునీమేను
నామయ జరా మరణముల్ పట్టవేవు
బంగరుకణికెల రంగారు లేఁతసీ
గ్రేళ్లను బుష్పాలు వీడిపోవు

గీ. కృశయయావనమోహనా కారివగుచు
శాశ్వతానంద సౌఖ్యరసంబులోన
నోలలాడుచు నెల్లపుడుండువమ్మ!
భువిగంతకాలము సీతాంభోజనయన!!

మ. పతికిన్ మాలలుఁగూర్చి సంతసము
సాపాదింప వాంఛించితో!
స్వతానందము పొందు జన్మాలకున్
సౌఖ్యంబు నీక్షోరితో!

అతులామోద సమాధిమాధ్వికవి
కట్టా! జాలివాటిల్లు గా
ర్వాత మిహోచ్చటనె యుండుదింక
సముగాంచలేవు నీవాళి

గీ. సుందరమ్ములైనట్టి వస్తువులు జగతి
నిత్యసంతోషకరములై నెలవులగుట
జనవముంగుదురుం జల్చెడు జనులకెల్ల
దర్శనీయమ్ము నీదు సౌందర్యమెప్పుడు;
కర్ణనీయంబు నీదు సౌభాగ్యపదవి;
మాననీయముసుమ్మ నీమానమెల్ల;
వందనీయము నీసతీత్వమ్ము! కాని;
మాలిని! యడిగెద నొక్కమాట చెప్పుము!
ఈసరోవరతీరమందీ వనమునల్లు
కాల్లలాగంగ నిల్చుచే సుఖంబో;
నీకు నీమనోనాథ సన్నిధిసుఖంబో;
సర్వభోగ, సమృద్ధిసాధ్యవస్తువందు
ప్రజలు గలిగిన నాటకుప్ప వందయోగ్యమై
ఇందుం జేసి కేళాగాం నాపిమ్మ మందు
సబల! నీదుజీవితములో సాధ్యులేదు;
మురిపిలేదు; గృహస్థ్యాప్తిలేదు; మూర్ఖులేదు;
తృప్తిపొంద నీగృహగుణ తృప్తిలేదు;
స్త్రీపురుష భేదములులేవు దివ్యపదమ!!!
సతతపరమానంద సుధాంకశ్రయమహోంతు
దక్షులైన లేఖకుపు వంశముగముందు;
దాంచుదంత మూను సమరత్వంబుగాండు
నిత్యనిర్మలానందము నెంపుకేకు
సామ్రాజ్య సౌందర్యముల్ శాశ్వతములు
బ్రహ్మకన్నను లేఖకబ్రహ్మ మిన్న

ధర్మేశా యాదిభాగం సకల గుణ కాంతిం పశ్యేమ ద్వాః పార్శ్వ స్థాన విశాల ... ప్రచయ విలసనస్యాప పాతి శ్రీ స్మృతిహ్యా ॥౨౫॥ శాకాబ్దే యుగ వేద విశ్వగణితే మాసె దపస్యేసితే। పక్షే వజ్ఞఖరాంశు దివసె శ్రీ గొల్లనా దాన్వయాత్॥ సంజాతో నరసింహభూవర మణిః శ్రీరాంబికా ప్రేమసీ॥ సోమ శ్రీ సర్వదం సుహూం సర్వదాం ధర్మేశ్వరాపణయేత్॥౨౬॥

మాపటి గంగులు లిఖితం.

శ 1354

కుమార యఱ్ఱభూపతి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు పెద్దిముక్కల తాలూకాలోచేరిన మా॥ పంచధార శి॥ ధోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేశియున్న శ్రీ ధర్మలింగేశ్వర స్వామి వారి దేవాలయం॥

ముఖమంటపంలో తూర్పు నైఋత స్తంభం పశ్చిమ వల్లను వున్న శాసనము.

స్వస్తిశ్రీ శుభాభ్యుదయ శకవర్షంబులు ౧౩౫౪ అగు నేటి పరీధావి సంవత్సర వైశాఖ శుద్ధ ౧౫ లు ఇందలు అ ... చంద్రవంశులైన నాగేంద్ర దేవ నక్ష... తొలువాని దేవమ్మగారికిన్ని సుపుత్రులైన కుమార యెఱ్ఱమరాజుంగారు పరమేశ్వర ప్రీతిగాను ఆ ... దేవస్థానాలయందు సమర్పించిన ధర్మముల వివరం.

పంచధారల ధర్మేశ్వరలింగానకు మానధేనునకు యిరువదేను మాడాలు యాభయిమేకలు యీ ... కొల్ల ... సధర్మలోయికి పంచధారలలో నడిన క్షేత్రం మొదలి యక్షింపుమాను నది తూములు ... తూములు వెరకి తూములు యిరువది. యింత మట్టుకు సమర్పణం చేసిరి.

కుమార యెఱ్ఱమరాజుంగారు పిఠాపురమునందున్న కేశ్వరలింగానకు సమర్పణమొనర్చిన యాభయి చాళుక్య భీమేశ్వరలింగానకు సమర్పణచేసిన మాడాలు ౧౦౫ ద్రాక్షారామ భీమేశ్వరలింగానకు సమర్పణచేసిన మాడాలు ౩౫ రాజమహేంద్రవరాన మార్కండేయ లింగానకు సమర్పణచేసినమాడాలు ౨౦ మంగళమహా శ్రీ శ్రీ శ్రీం కేయును

శ 1354

గవరముద్దంశెట్టి

విశాఖపట్నం జిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు పెద్దిముక్కల తాలూకాలోచేరిన మం॥ పంచదార శి॥ ధోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేశియున్న శ్రీ ధర్మలింగేశ్వరస్వామివారి దేవాలయం॥ ముఖమంటపములో తూర్పునైఋత స్తంభంమీది శాసనము॥ స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౩౫౪ అగు నేటి పరీధావి సంవత్సర వైశాఖశు ౧౦ గురువారం రాజమహేంద్రవరపు గవర ముద్దంశెట్టి సంగముల్లిశెట్టి గారకడ పాపవినాశన దేవరకు శిలానిర్మితమయిన గది కట్టించి పూజోపహారములకై పిన్నలములో తాలోదితమూల్యము పెట్టి సమర్పణచేసెను. శ్రీశైల నిత్యాదల ముఖ్య పుణ్య దేశ్వరా॥

శ 1448

ముకుందసాహిణి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానంబాబతు పెద్దిముక్కల తాలూకాలోచేరిన మం॥ పంచధార శి॥ ధోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేశియున్న శ్రీధర్మలింగేశ్వరస్వామి వారి దేవాలయం॥

పంచధారలవ దక్షిణగోపురంలో పదునారు స్తంభంమీది శాసనం॥ ...... స్వస్తి శకవర్షంబులు ౧౪౪౨ అగునేటి హేవళంబినామసంవత్సర కార్తీకశుద్ధ ౧౦ శుక్రవారం శ్రీమద్భారద్వాజగోత్ర శ్రీధర రాజనరేంద్రులు మహాపాత్రులుంగారు ధర్మేశ్వరస్వామి గారు పంచధార తీరదక్షిణద్వారగోపుర ప్రతిష్ట చేసిరి శ్రీ శ్రీ శ్రీ శ్రీ జేయును.

శకం—లేదు

చన్నప్రగడ చన్నకవి

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు నెల్లిమర్ల తాలూకాలోచేరిన మం॥ పంచధార శివారు దోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేసియున్న శ్రీధర్మలింగేశ్వరస్వామి వారి దేవాలయం—

పంచధారలకు దక్షిణం గోపురంలో పదునారు స్తంభంమీది శాసనము—

జయతి శశకలావతంస్యాగ హేమాద్రి చాపః వృషపులకర వినోదః పుణ్యగణ్య ప్రభావః సురనికరమహా సేవితా శేషతీర్థః ఫణిగిరివర సంగః ధర్మ శ్రీధర్మలింగః

చన్నకవిశ్యం

శ 1460

నరేంద్రమహాపాత్రులు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు నెల్లిమర్ల తాలూకాలోచేర్న మం॥ పంచధారల శివారు దోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేసియున్న శ్రీధర్మలింగేశ్వరస్వామి వారి దేవాలయం॥ పంచధారలకు తూర్పుమంటపంలో వున్న స్తంభముమీది శాసనము—

స్వస్తి శకవర్షంబులు ౧౪౬౦ అగునేటి విళంబిసంవత్సర నిజజ్యేష్ఠ ౭౧౦ శుక్రవారం స్వస్తిశ్రీ సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజులయిన శ్రీనోడమహాపాత్ర శ్రీహరి శ్రీహరి నరేంద్రమహాపాత్రులుంగారు తమతండ్రి నాయక్య సర్వరాజ మహాపాత్రులున్ను తల్లి సర్వ దేవమ్మగారికిన్ని ధర్మముగానున్ను ఆచంద్రార్కముగా నున్ను ఉమామహేశ్వర శ్రీతిగానున్ను పంచధారలకు తూర్పున మంటపం కట్టించి సమర్పించిరి—

శకం—లేదు

విశాఖపట్నంజిల్లా యిలాకా విజయనగరం సమస్థానం బాబతు నెల్లిమర్ల తాలూకాలోచేర్న మం॥ పంచధార శివారు దోరపాలెం గ్రామానకు ఉత్తరంగా వేంచేసియున్న శ్రీధర్మలింగేశ్వరస్వామివారి ఆలయం అలు ముఖ పదునారుద్వారం గోపురంలో వున్నఒక స్తంభం మీది శాసనము శ్రీపతిలా చన్నప్రగడ చన్నవిరాజ కవిహంసతోట ధర్మలింగ ముకు గుడికట్టించెను. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీం జేయును.

శ 1114

వృథివీశ్వర దేవరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా సర్వసిద్ధి తాలూకాలోచేరిన మం॥ దిమిలె గ్రామమధ్య వేంచేసియున్న శ్రీ వర్మేశ్వరస్వామివారి ఆలయంలో ముఖ మంటపం స్తంభంమీది శాసనము—

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౧౧౪ అగునేటి విషుమసంక్రాంతి నిమిత్తమున దిమిలె శ్రీమహాదేవరకు శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ పృథివీశ్వర దేవరాజులు దిమిలె నాటికి పుత్రించిన యడియాడి పోలయసలుపతిలి వారిన్ని వారాకుడు యూరాజులు

శ్వర జాయమహాదేవ్రులకు పుణ్యార్థముగా నా చంద్రార్కముగా నడుచును పెట్టిన యఖండదీపమునకు నక టికి సమితె మహాజనమువద్దనుండగిన మూల్యము పెట్టి కొనిపించిన హేతువుగా నిల్పితిని యీపూర్వ దక్షిణ మున శానాలో నెలపాలయానందు పెట్టిన యుత్తమ భూమి ఖ ౧. అరగాచార్య లిఖితం॥

విశాఖపట్నంజిల్లా యిలాకా చోడవరం తాలూకాలో చేర్ని మం॥ జుత్తాడ గ్రామంలో వేంచేసి యున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో కిందపడియున్న గుండ్రస్తంభంమీదను వ్రాసియున్న శాసనము—

స్వస్తిశ్రీ శుభశకవర్షంబులు ౧౨౭౧అగు నేటి పుష్యబహుళ దశమియు మీన శుక్రవారమున ఉత్తరాయణసంక్రాంతిని దుత్తాడ శ్రీజనార్దన వల్లభునికి అఖండదీపమునకు కొంకరలపాటి నాలమున ఆగ్నేయ హ్రగట్టుదక్షిణమున పందుము క్షేత్రమున్ను హితసేనికొడుకు పెద్దమ్మ కాలో విత మూల్యములు పెట్టి ఆచంద్రార్కస్థాయిగా నిల్పిపెట్టెను.

ఇది వైష్ణవ పక్షం॥

విశాఖపట్నంజిల్లా యిలాకా చోడవరం తాలూకాలో చేర్ని మం॥ జుత్తాడగ్రామంలో వేంచే సియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవాలయం లో కిందిపడియున్న గుండ్రస్తంభం మీద వున్న శాసనము—

శ్రీవల్లభరాయుండు ఏమునట్లుగాని గంగసాని అవలిత్తను మాభండారానకు నేము అడిగిన ధనం పెట్టితిరి గనుక యీకంభారం అప్పారంటిల్లి నివాది మహాజనసానసమ్మతింగాను ఆచంద్రార్కస్థాయిగా॥

శ 1354

ప్రతాపవల్లభరాజు

విశాఖపట్నంజిల్లా యిలాకా చోడవరం తాలూకాలో చేర్ని మం॥ జుత్తాడ గ్రామంలో వేంచేసి యున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కిందపడ స్తంభం మీదను వ్రాసియున్న శాసనము—

స్వస్తిశ్రీ శుభశకవర్షంబులు ౧౩౫౪ అగు నేటి పుష్య శు సోమవారమందు దుత్తాడ శ్రీవల్లభరాయునికి శ్రీమన్మహామండలేశ్వరులైన ప్రతాపవల్లభరాజు మహాపాత్రులుగారికి వచ్చ్యవంశపురాజులకున్ను మాకున్ను ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిగా నున్ను రాజ్యాభివృద్ధిగా నున్ను లోను రేవుదుమున్ను జొప్పక్షేత్రంలోను పడమటిరుద్దుంగా పందు వన్ను బృందావనమును సమర్పిస్తిమి— ఈధర్మము శ్రీవైష్ణవపక్షం అర్ధరక్షా—

శ 1353

లింగభూపాలుడు

బందరుజిల్లా యిలాకా గోదవరం తాలూకాలో చేర్ని మం॥ గోపవరంలో కేశవస్వామి ఆలయంలో ముఖమంటపంలో వృత్తాం పకటో స్తంభంమీది శాసనము—

శాకా ద్రైత్రయ వాతవిశ్వగణిత స్వద్రఖరాశ్వే పుష్యేవైశాఖతురృతియ్యా రవిదినే నుక్త్వా న్వయా యాగ్రణీః॥ శ్రీరంగకీర్తివాల సూనురమలో శ్రీలింగ భూపాలకా దుత్తాడ స్థిరమార్జ సోమకుధర శ్రీవల్లభా యాఖ్యయా॥

స్వస్తి శ్రీమన్మహామండలేశ్వరులయిన్న పొద్దాది ప్రతాపశ్రీరంగరాజులకు కుమారులైన శ్రీవీరప్రతాప సింగరాజులు తమకున్ను మాతృపితృ వంశపు రాజులకున్ను సుకృతంగానున్ను ఆయురారోగ్య మాధర్మ సిద్ధిగానున్ను పుత్రపౌత్రాభివృద్ధి గానున్ను రాజ్యాభివృద్ధిగానున్న దుత్తాడగ్రామం శ్రీవల్లభరా యునికి అష్టభోగసిద్ధిగాను ధారాదత్తం చేశి యుస్తిమి. ఈధర్మానకు ఏరాజులు తప్పినాను ఆరాజులున్ను ఆరాజుల ప్రధానులున్ను గంగక్షేత్ర గోవులనున్నూ బ్రాహ్మణులనున్నూ స్వహస్తమున చేసిన

దోషాన బోదురు. సింహాద్రినాథుండు ఆరగించే అమృతపడిలో విషం పెట్టిన దోషాన బోవుదురు—

శకం—లేదు

ప్రతాపవల్లభరాజు

విశాఖపట్నం జిల్లా యిలాకా పోడవరం తాలూకాలో చేరిన మం॥ పోడవరంలో కేశవస్వామి ఆలయంలో ముఖమంటపానకు వున్న దక్షిణం వకటో స్తంభంమీది శాసనము—

శ్రీవిశ్వావసు సంవత్సర చైత్ర బ ౫ గురువారం శ్రీమన్మహా మండలేశ్వరులైన ప్రతాపవల్లభరాజు మహాపాత్రులుంగారు మాతృ(సూర్య)వంశపు రాజులున్నూ మామున్నూ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిగానున్ను పుత్రపౌత్రాభివృద్ధిగా నున్ను దత్తాన శ్రీవల్లభరాయలకు భోగానకు దత్తాన గొల్లకోటికోటకు మొదలయిన గొల్లటికం ఇస్తిమి. ఈధర్మానకు యెవ్వరుగదా తప్పితేను గోబ్రాహ్మణహత్య చేసిన దోషాన బడుదురు.

శ 1389

ప్రతాపవల్లభరాజు

విశాఖపట్నం జిల్లా యిలాకా పోడవరం తాలూకాలో చేర్ని మం॥ పోడవరంలో కేశవస్వామి ఆలయంలో ముఖమంటపానకు వున్న వకటో స్తంభం మీది దక్షిణపు పలక శాసనం—

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౩౮౯ అగునేటి సర్వజిత్సంవత్సర కార్తీక బ ౧౦ ఆదివారం స్వస్తి శ్రీమత్ మహామండలేశ్వరులయిన ప్రతాపవల్లభరాజులకు రాజ్యాభివృద్ధిగానున్ను ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధి గానున్ను పోడ్డాది వృష్ణపాలక్యవారి కాశియుపాంతరాన్ని అవి...కిని దుహంతిన్ని దత్తాన శ్రీవల్లభరాయుల నగరి స్థానంవారికిన్ని సాగినవ్యులకున్ను శ్రీవైష్ణవులకున్ను పుష్పగద్యం సర్వమాన్యం చేస్తిమి అంతివట్టు పాలికి తప్ప యువ్వవారిన్ని ఆదండీలున్ను వృష్పగద్యం చేసిరా ఆసానుల త్రాగి మొద్దాలు తారు త్రాగి వారు గాడిదె మొ...లు త్రాగివారు—

శకం—లేదు

వల్లయపడాలు

విశాఖపట్నంజిల్లా యిలాకా పోడవరం తాలూకాలో చేరిన మం॥ పోడవరంలో కేశవస్వామి ఆలయంలో ముఖమంటపంకు వున్న వకటో స్తంభం మీది దక్షిణపు పలక శాసనము—

శోభకృతు సంవత్సర కార్తీక శు ౭ సోమవారం శ్రీపడ్డాది రాజ్యదీపికులైన శ్రీవల్లభరాజు మహాపాత్రులు నిజహితులయిన శ్రీవల్లయ పడాలు మహాపాత్రులుంగారు దత్తాన శ్రీవల్లభరాయలకు దత్తాన కనుమూరివారు మొదలయ్ని కంసాలెవారు లేడిపన్ను వరాహులు దేవుని పీఠా భోగానికి యెండ్లు నాలుగింటికి దివం దుగ్గాడి లెఖ్కయాడాద కనుమరిసైదయ ఆసరిపీరయ వక్క గంగయ అగసాల యర్రయ పేరి ఎవ్వరుగదా తప్పితేను గోబ్రాహ్మణవధ చేసిన దోషాన బోదురు వల్లభరాయులఅన్నుతపడిలో విషం పెట్టిన దోషానంబోదురు.

శకం—లేదు

బొంకుల వల్లయ

విశాఖపట్నంజిల్లా యిలాకా పోడవరం తాలూకాలో చేర్ని మ॥ పోడవరంలో కేశవస్వామి ఆలయంలో

బలక్షీణం అవుతుంది అని ఇప్పుడు సమాధానం చేసి వారు ఇచ్చిన పయికం పుచ్చుకోవడం బహువుత్తము కార్యం అని మనవి వ్రాసుకున్నాడు గనుక ఆమాటలున్ను సీతారామరాజుగారు మనస్సులో చాలా విచారించుకొని లక్ష రూపాయీలు జమాబందీకిన్ని అసలున్ను బహుమానం చేసి అంపించినారు. ఇట్లా ఆరుసం॥రములు జరిగింది. సమస్థానం పోయ్యేవెన్క మరి వర్తించిందికాదు. ఈ బస్తరు సరంజాముచేసిన బహుదినములు అధికారం చాలా మాలున్ను గడిచిన తర్వాతను మరి వర్తించ. చిత్రకథలు అయింది! పురాణకథలు!!

కుంఫిణీవారు దేశాలుయావత్తూ కమిటీవిచారించి వచ్చినప్పుడు కమిటీ యిచ్చినారుకారు. అప్పటిక్ని బుర్రాబుచ్చన్నగారు బ్రతికివున్నారు. కన్క కమిటీ ఇవ్వడాన్కు సమ్మతించినారుకారు. వారితుల వారసున్ను జోగిపంతులు శ్రీకాకుళంలో వుండగా జగన్నాథరాజు పూసపాటివారితో విరోధపడి వుండేసరికి సీతారామరాజుగారు ఇతన్ని పట్టి ఖయిదుచేయించిరి గనుక జగన్నాథరాజుభార్య విశాఖపట్నంలో వున్న వారితువార్కి కబురుపంపించుతుండే పూసపాటివార్ని యెట్లాగయినా లొంగతియ్యవలెనన్న మాట వున్నది గనుక యీవుపాయం చేసి జగన్నాథరాజుని వదిలితేకాని అనుకూలం కాదని అతన్ని గనుక పంపితే నిరూపమాను చాలా విరోధంవస్తుంది అతను మాకొకుకగన్క మేము అనాదరణచేసితిమయినారి. ఖయిదు వదలువని కుంఫిణీవారు వచ్చి అడిగేసరికి సీతారామరాజుగారు బుర్రా బుచ్చన్నగార్ని పిలిపించి జగన్నాథరాజుదగ్గర పెట్టుకుని యీపని ఈలాగున్న దిగావచ్చి తెస్తున్నది ఇందుకు యేమిసలహా అని ఆలోచన అడిగితే బుర్రాబుచ్చన్నగార్కి [illegible] ధరి గనుక జగన్నాథరాజు వున్నది తెలియక యీమన్న చెప్పిన ఆలోచన మాటలు జగన్నాథరాజు మనస్సులో ఖయిదు చేయించడమే కాదని. మించిపట్టు ఇన్ని నాడు ఇదిన్ను శత్రుత్వం ఫాయిదా తెచ్చి అవన్నీ చేసినారుకారు. కాబట్టి కార్యం మిగిలిన తర్వాతను యెన్న ఆలోచన అడుగుతారు. అందుకు ఇతన్ని తలకొట్టినా మీసమస్థానం పోతుంది. లేక వుంచినా మీసమస్థానం పోతుంది. అని శలవు ఇచ్చినారు. సీతారామరాజుగారు యోచించిన ఆలోచన ఇష్టానికి విరోధంగా వుండినలేవని జగన్నాథరాజుని దగ్గరపెట్టుకొని బుచ్చన్నగార్ని ఆలోచన అడగడం ఏమిటని బుచ్చన్నగారు ఆలోచన చెప్పేసరికి జగన్నాథరాజుగారు బుచ్చన్నగారిని చూచి యేమయ్యా నేను మీకు యేమివిరోధంచేసినాను గనుక ఈలాగంటిమాటలు సెలవిస్తారని నిండా ఆగ్రహపడినందున్ను ఆమాటలకు బుచ్చన్నగారు అన్నలాగు నీమీద విరోధంచాత చెప్పినవారము కాము. స్వామివారి సొమ్ము తింటూవున్నాము గనుక వారడిగిన ఆలోచన అడిగినప్పుడు చెప్పక అనుకూలం కాదు. గనుక చెప్పినామని ఇవతలికి లేచివచ్చినారు. మరి కొంతదినములకు జగన్నాథరాజుగార్ని ఖయిదు విడదలచేసినారు. గనుక కుంఫిణీవారున్ను జోగిపంతులుగార్ను శ్రీకాకుళంలో వుండగా అక్కడకు పోయి జోగిపంతులుగార్ని కలుసుకొని పూసపాటివారి దేశంతో గురించి వంద్యున్ను సాలీనా నగదు పదినిమిదిలక్షల రూపాయీలు వసూలుఅవుతుంది. అందుకు మీరు ఇచ్చే జమాబందీ నాలుగులక్షల యాభైవేల రూపాయీలుగాక్కి తతిమ్మావారు అనుభవిస్తున్నారు. అని కాగితంవ్రాసియిచ్చి వారి మర్మం యావత్తూ తెలుసుజేసినారు. గనుక్కు జోగిపంతులుగారు కుంఫిణీవారి దగ్గిర సర్వాధికారులయినందున్ను ఆకాగితాలు దాఖలుకని పూసపాటివార్ని వంచ కర్యంలో తేవాలని బహుప్రయాసపడినారు. వీరు నిండా బలవంతులు అయినందున్ను లొంగినారుకారు. కాని జోగిపంతులున్ను [illegible] విరోధంగా వుండటా వచ్చినారు. యింతలో సీతారామరాజుగారు; బుర్రా బుచ్చన్నగారు ఆలోచన చేసుకొని జగన్నాథరాజుగార్ని పిలిపించక కాని అవ్వాలవకాశముకొని కుంఫిణీవారి సేవను జగన్నాథరాజు మాకు బంధువుడు

...లకు బహుదినాలనాటి నౌకరు. గనుక ... దుంతిమరొక్కొగ్గపు పనులు చేసినా మేము క్షమించవలసిన కర్తవ్యం గనుక అతణ్ణి మాదగ్గిర వుంచుకొమ్మని వుత్తరాల్రవాసి తనమనుష్యులను పంపించినందున్ను జగన్నాథరాజున్ను యేలాగైనా దేశంలోకి రావాలన్న మాట వుండివున్నందున్ను కుంఫిణీవార్ని జామీనువుచ్చుకొని అనకాపల్లి గ్రామం మొఖాసియిచ్చినందున్ను ఆగ్రామాన సీతారామరాజుగారి అటంకం లేకుండా కుంఫిణీవారి సిర్కారునుంచి ఫర్మానా పుట్టించుకొని యున్నటికిన్ని తమ్ము రాజుగారు కంపకర్యం చాలకుండా జాగ్రతచేసుకొని కుంఫిణీలో సెల్వుతీసుకొని విజయనగరం వచ్చి ప్రవేశించి సీతారామరాజుగార్ని కలుసుకున్నటప్పుడు చాలా ప్రీతి చేసినారు. మరికొన్ని దినములు ఉన్నతర్వాతను జగన్నాథరాజుగార్ని పిలిపించి నీవు కుంఫిణీలో తాలూకానుగురించి చేరని బిల్లంగి పెట్టితివికదా, ఇప్పుడు యేమి ఆలోచన అని సీతారామరాజుగారు అడిగినంతల్లో నన్ను జమాబందీకి పంపిస్తే యిప్పటి నిన్ను వాడికి జాగ్రతచేసుకు వస్తానని అనేను గనుక తా॥ జమాబందీ తేరుగడపవచ్చినప్పుడు జగన్నాధరాజుగార్ని అంపించినారు గనుక ఈయన్ను కుంఫిణీలోకిపోయి మామూలుప్రకారం నాల్గులక్షల రూపాయీలు పేష్కాయీల్లు కాగితంవ్రాసి ఇచ్చి ఇప్పటికిన్ని, మామూలుపట్టి నమాయిండీ ప్రాప్తికి, నిజాము చెల్లుబాటవుతుం యిటువంటి సంగతి అని అడిగితే అందుకు జగన్నాథరాజు అన్నమాట, మనవు నేను చెప్పింతే నమ్మకుని వున్నారుగదా? యిప్పుడున్నా అదే ప్రకారం నేను చెప్పినమాటలు నమ్మకోవలసినదని యిటువంటిమాటలు మాట్లాడి కొలుక్కు కట్నం కానుకలు ఇచ్చి సమ్మతి కలిగించి మామూలు ప్రకారం జమాబందీ తేరుగడచేసుకొని వచ్చినారు గనుక నాటినుంచీ జగన్నాథరాజు పరితో వుంటూవచ్చినారు. జాని మన్ఘోరగారు చీఫుగా వచ్చినప్పుడు విజయనగరం కోట పరిశీలించిరి గనుక సీతారామరాజు విజయరామరాజుగారు ఇద్దరున్ను లోనిదగ్గిర ప్రవేశించి వుండగా మరికొన్ని దినములకు కుంఫిణీవారు వీరిచాత కట్నాలు కానుకలు పుచ్చుకొని కోట ఇచ్చిరి గనుక వీరున్ను కోటలో ప్రవేశించి ఉన్నంతలో అంతటనుంచి జగన్నాథరాజుగారు విజయరామరాజుగారిపక్షమై మాట్లాడి సీతారామరాజుగారి యొక్క పోరమున్ను అక్కర లేకుండాచేసి విజయరామరాజుగారు, రాజాంగమున్ను తామదివానుఅయి అక్కడనుంచి చెన్నపట్నం వచ్చి సీతారామరాజుగారిన్ని, బహా సదమశ్శిక్షా కేశములోకి వచ్చి, దివానాగిరీ చేస్తూ, సెలవోప్పిస్తారు తామున్ను రాజుగారున్ను చెన్నపట్నం రాక లేవని విచారణ చేస్తూవున్న సమయంలో సీతారామరాజుగారికి యుక్తిచేసి చెన్నపట్నం నుంచి విశాఖపట్నంలో వున్న చీఫ్ చేత జగన్నాథరాజు బత్తి ఖయిదుచేయించమని తాకీదు తెప్పించినారు. అప్పుడు విజయరామరాజుగారు విశాఖపట్నం వచ్చి ఉన్నారుగనుక వకపార్శ్వమందు నాటి దివానాంచపడంగా అక్కడ దిగివున్నారు. సీతారామరాజుగారు వేరే వకచోట దిగివున్నారు. అప్పుడు విశాఖపట్నంలో వున్న నవాబు జగన్నాథరాజుగార్ని తాను ఉన్న మేడమీదికి పిలిపించి కొంతసేపు మాటలు జరిగినతర్వాత నిన్నుపట్టి ఖయిదు చేయించమని చెన్నపట్టణం కుంఫిణీవారివద్ది, అయింది ఖయిదుచేస్తారని తెల్విఇచ్చినారు. అందుకు జగన్నాథరాజుగారు బహు మర్యాదాంగీకరణ తన్నీ మంచిమాటలను నిజమని తప్పించుకొని ... పోతాను గనుక మీమనస్సు ... చేయ్యమని అంటూ వుండి ఇంతలో జలబాధకు పోయినట్లుగా కొలనుములోకి పోయినారు. క్రిందవున్న పారాశిఖామణులను జగన్నాథరాజుగారు ... పోనియ్యవద్దని తాకీదుచేసినవారు కారు కుంఫిణీవారు అనుకున్న మాట. వాన ఖయిదుఅంటే నే చాలును. అక్కడకెని భయం తగులుతుందిఅని అనుకున్నారు గాని యికను యమునన్నగారిదగ్గిర అయినా పోయి మాట్లాడితేగాక లపాటి ... తెలియదుగనుక ఇతను మేడమీదనుంచిరా, కర్వేష్టి ... వస్తుంది గ

న్కూ ఆ తోరణం క్రిందికిదిగివచ్చి పాలకీలోకూర్చుని బోయీలకు అతిత్వరగా పకవిముఖంలో విజయరామరాజుగారి బసకు తీసుకుపోతే మీకందరికీ చేతులకు మురుగులజోడు వేయిస్తానని ఆశపెట్టి పట్నంలో సభామేర వచ్చేవరకు చీఫ్ దొరవారు అప్పుడు సోలదాదులను పంపించి జగన్నాథరాజును యెక్కడ చూస్తే అక్కడ పొడిచివెయ్యమని హుకుం ఇచ్చినారు.

మరినిమసాన్కి వీరిపాలకీ వీధిమరుగుఅయిఅగపడలేదుగనుక చీఫ్ దొరగారు మేడదిగి క్రిందికి వచ్చి తమతాలూకు ఘోరాలుచుస్తూవున్న కుంఫిణీ సిపాయీలను జగన్నాథరాజును యెందుకునిమిత్యంజేసి పోనిచ్చినారని దబాయించేసరికి వాండ్లను ఖయిదు అన్న మాటే తెలియదు. గనుక మీరు మాకు ఆటకాయించుమని వర్డీ చేసినట్లు అయితే పోనియ్యక పోదుము. కాబట్టి మీరు శల్య ఇవ్వలేదు గనుక పదిమంది పెద్దమనుష్యులవలెనే అతను వచ్చిపోతాడని పోనిచ్చినామని వాండ్లు నేరం తప్పించుకున్నారు.

ఇంతట సదరు దొరవారు తమ తాలూకు సిబ్బందివారు జగన్నాథరాజుగార్ని పట్టుకొని అయినా వస్తారు లేనట్టుఅయినా పొడిచి అయినావస్తారని ధైర్యంతోటి ఉన్నారు. ఇట్లావుండగా జగన్నాథరాజుగార్ని పట్టుకరాబోయిన సోలందాదులు అయనను కనుక్కోలేక అతనువుండే బసకు పోయినారు. జగన్నాథరాజు తన బసలోవుంటే పట్టుకపోతారని విచారించి అమాన్గానే పోక చక్కా విజయరామరాజుగారు దిగివున్న స్థలంలోకి వచ్చి తలుపు కొట్టి చేసినారు. అంతట రాజుగారు మేల్కొంచి కోపం వచ్చినందున్న, ఇతను, మహాప్రభూ! జగన్నాథరాజును, తలుపుతీసి కాయగా నవేటప్పటిక్కి మహారాజులుంగారు లేచి తలుపుతీసి యేమిపూర్వోత్తరం అడిగిరి గనుక యీస్థితి యావత్తూ జగన్నాథరాజు మనవిచేసేసరిక్కి బహుకోపంవచ్చి తమ జగన్నాథరాజును ఇంతపని చేయించ్చడానికి వీర్కి యెవరు శలవు ఇచ్చినారు అని జగన్నాథరాజు వీపు మీద చేయివేసి దిలభరీగా ఉండుమని అంటూవుండగా ఇంతిలో సోలదారులు, జగన్నాధరాజుబసలో నెవరికి అక్కడపెలేనందున్న రాజుగారి దేవిడీలోనిక్కి వచ్చి ముందటిఘారాలవద్ద సవ్వేవున్న రాజుగారి సిపాయీలు ఆటకాయించి మీరు యెవరని అడిగినారు. వాండ్లు అన్నమాటలు మేము కుంఫిణీవారి తరఫు సోల్దారులము జగన్నాధరాజు ఇక్కడికి పారిపోయి వచ్చినాడు గనుక అతన్ని పట్టుక పోవడానిక్కి రావడమయినదని చెప్ప లోపలపొయ్యేసరిక్కి రాజుగారు తమతాలూకు సిబ్బందివారిచేతను, మెడపట్టి గెంటించి బైటికి నెట్టించినారు. అంతట సోలదారులు తిరిగి దొరలవద్దకువచ్చి ఈ సంగతియావత్తూ చెప్పుకునేసరిక్కి దొరలకు మహాకోపంవచ్చి జగన్నాధరాజును విజయరామరాజుగారివద్ద నున్నప్పటిక్కిన్ని పట్టితెప్పించి ఖయిదు చేయించవలెనని విచారించి తమతాలూకు పటాలాలను తయారీకమ్మని వర్డీ ఇచ్చినారు గనుక ఈ ఆలోచన యావత్తు సీతారామరాజుగారిక్కి తెలిసి చీఫ్ దొరవారిక్కి ఖబురుపంపించినారు. యేమంటే జగన్నాధరాజు మీ మేడమీదకు వచ్చియే. ఖయిదులోకి వచ్చిన తర్వాత తను, మిమ్మున దగాచేసి పారిపోయి వచ్చినాడు. మీరు అప్పుడే చేతివాన్ని వదలి అజాగ్రత చేసినారు. ఇప్పుడు విజయరామరాజు పదివేలరాణువతో ఉన్నాడు. వారిలోపోయి ఇతను శరణు చొచ్చినటియవాతను విజయరామరాజుగారున్ను వారి తాలూకు పదివేలమంది రాణువానున్నా కూడా ప్రాణాలు పోయ్ని వెన్క మరీమీరు జగన్నాథరాజును తీసుక్రావలసి ఉంటుందిగాని అంతవర్కు తమువిజయరామరాజు మనిషి మీకు అప్పగించువాడుకాడు కాబట్టి ఇక అతనిక్కి పోవడానిక్కి పోవడం మంచిది కాదనిన్ని వర్తమానం పంపించి ఆపని మానిపించినారు.

అనంతరం అక్కడనుంచి విజయరామరాజుగారు జగన్నాధరాజుగార్ని కూడా తీసుకొని సైన్యసమేతంగా వచ్చి విజయనగరం ప్రవేశించినారు.

పిమ్మట పదిదినములున్ను శీతారామరాజుగారు అనకాపల్లి ప్రవేశించినారు. తరువాత యీ పీష్‌దొరగార్కి వుద్యోగం తగ్గైదు అయిపోయినది. తర్వాతను విశాఖపట్నానికి చీఫ్ కలెక్టర్ వచ్చిన వెనుక జగన్నాథరాజుగారు తిరుగాపోయి వారినికల్సుకొని వినీతపర్చుకొని శీతారామరాజుగారిని యకాయకిని పట్టుకుపోయి విశాఖపట్నంలో ఖయిదు చేయించడాన్కి సిద్ధంచేసి విజయరామరాజుగార్కి యెరుకలేకుండా శీతారామరాజుగారు వేమరికొన్న సమయంలో కుంఫిణీవారు బారుతెప్పించి వారిని, శిశుబాలవృద్ధులతోటిఖయిదుచేయించి శీతారామరాజును సవారీయెక్కకుండా నడిపించి తీసుకువస్తూవున్న సమయంలో విజయరామరాజుగారు సింహాచలం దగ్గిర వున్నారు. విశాఖపట్నానికి ఆయ్‌క్రోసులు! ఇంత దగ్గిర వున్నప్పటికిన్ని కబురు తెలియకుండా చేసినారు. జగన్నాథరాజు మంత్రాంగం ఇంత బలువు అయినది. ఈలాగున్న శీతారామరాజు కాలినడకతో వస్తూ తమ్ముడికి వర్తమానం పంపించుకున్నారు. యేమంటే జగన్నాథరాజు మమ్మును స్త్రీపురుషులను సమేతం ఖయిదు చేయించి కుంఫిణీవార్కి అప్పగించినాడు. అనకాపల్లినుంచి కాలినడకతో విశాఖపట్నమునకు యీపూటక దూరంవచ్చినాము. యిక రెండు ఘడియల్లు వెళ్ళి కోటలో కుంఫిణీవారి ఖయిదులో ప్రవేశించుతాము. నీవు అభిమానం కలవాడవుగనుక అయితే వచ్చి అడ్డగించి చిన్నవాండ్లను నన్ను తీసుకుపోవడం ఉత్తమకార్యం అని వర్తమానం పంపించేటప్పటికి ఆమాటలు వింటున్నే జగన్నాథరాజుమీదను ప్రళయకాల రుద్రునివలెనే కోపం చేసి అక్కడనుంచి వారు విశాఖపట్నం వుత్తరకై దాటేవర్కు తమతాలూకు పదివేలరాణువతోటి అడ్డగిలినాడు. గనుక ఈ సమాచారం యావత్తూ కుంఫిణీవారి సరదారుడు ఫిషన్ కుంప, తెల్లవార్కి ఖబురు అందించేటప్పటికి ఈవృత్తాంతం జగన్నాథరాజున్ను విని, తమచేస్ని ఆలోచన్న తిరిగిందికాదని వింటా విచారపడుతూవుండగా ఇంతున్ను సలహా యేమని కుంఫిణీవారు అడిగేటప్పటికి జగన్నాథరాజు చెప్పిన సంగతి యేమంటే మీతాలూకు సరదారుడు శీతారామరాజుదగ్గిర పదివేల రూపాయిలు లంచంతీస్కుని ఇంత అలస్యంగా తీసుకురాబట్టి విజయరామరాజుగారు అడ్డంతగిలినారు. అంతా భ్రష్టుఅయినది. అదిగనుక మీ సరదారుడు లంచంపుచ్చుకొన్నమాట నిజంగాని అబద్ధంకాదని ఈ తీరున చెప్పినంత్సున్ను వారలు వారు అడిగినది. వాడి నేరంవుంటే అతన్ని విచారిస్తాము ఇప్పుడు లడాయి అయినా చేసి శీతారామరాజును తీసుకువస్తూమా లేక మానుదుమా చెప్పుమన్నారు. గనుక జగన్నాథరాజు చెప్పిన సంగతి, కార్యం మిగిలిపోయ్నది. యికమీద అల్లోక్తి పోవద్దని మానిపించివేసినారు. అక్కడనుంచి విజయరామరాజుగారు అన్నగార్ని తీస్కుపోయినారు. ఈకథ ఇట్లావుండగా ఇంతలో శ్రీకాకులమునుంచి జోగిపంతులువారు విజయనగరం రాజలెనని విచారిస్తూయుండగా ఈవర్తమానం రాజుగార్కి తెలిసి యెరురుకుండా బ్రాహ్మణ బుచ్చన్నగార్ని పంపించడం వుత్తమం అని విచారించినారు. ఆదినములలో తాండ్ర నరసయ్య అనే వెలమదొర దివాను అయివున్నాడు గనుక బుచ్చన్నగారు అన్నమాట తాండ్ర నరసయ్య పంపిస్తే తరువున తప్పకుండా మాట్లాడును ఇదని మనవిచేసెను గనుక అందుకు శీతారామరాగారు అన్నమాటలు. అతను వెళితే జోగిపంతు తాంబూలం యివ్వను ఇప్పుడు విసేమాటలు విజ్ఞాపిస్తే పడమటిదేశం జమీందార్లు దేశాలు వస్తే తమ వరు మీదనుంచి లేవడంలేదట మీరు గనుక వెళ్ళితే అనుచితం జరుగదు. మీరేవెళ్ళమని బుచ్చన్నగార్కి శెలవు ఇచ్చినారు.

గనుక వారిశెలవుప్రకారము బుచ్చన్నగారు తాండ్ర నరసయ్యగారి సమేతంగా జోగిపంతులుగార్కి యెరుకకుండా పోయి వారివద్దకి బ్రాహ్మణ బుచ్చన్నగారు వచ్చినారని వర్తమానం అంపించేటప్పటికి జోగిపంతులుగారు లేచి యెదురుగుండా వచ్చి కౌగిలించుకొని తీస్కుపోయినారు. ఆసమయములో తాండ్ర న